తీన్మార్
తెలుగు దినపత్రిక

# కార్పొరేట్ల గుప్పెట్లోకి సహకార డెయిరీలు

మోడీ నేతృత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం వాగ్దానం చేసిన సహకార సమాఖ్య వాదం బలవంతపు సమాఖ్య వాదంగా మారిపోయింది. 2019 నుంచి జరిగిన సంఘటనలను పరిశీలిస్తే గుజరాత్‌కు చెందిన కోఆపరేటివ్ అమూల్ డెయిరీ ఇతర రాష్ట్రాలకు విస్తరించడం ద్వారా ప్రైవేటు కార్పొరేట్ పెట్టుబడి ప్రవేశిస్తున్న క్రమం బిజెపి సహకార ఫెడరలిజం అసలు రంగు బయట పెడుతుంది. కొత్తగా మోడీ సర్కారు కేంద్రంలో సృష్టించిన సహకార మంత్రిత్వశాఖకు ఇన్‌ఛార్జిగా ఉన్న హెూం మంత్రి అమిత్‌షా, కర్ణాటకలోని మాండ్యాలో పర్యటిస్తూ గుజరాత్‌కు చెందిన కోఆపరేటివ్ డెయిరీ అమూల్‌లో కర్ణాటక రాష్ట్ర సహకార డెయిరీ నందినిని విలీనం చేయాలన్న ఉద్దేశాన్ని బహిరంగపరిచారు. షా ప్రకటనపై కర్ణాటకలో రైతులే కాకుండా అన్ని రాజకీయ పార్టీల నుంచీ తీవ్ర వ్యతిరేకత వచ్చింది. బిజెపి రాజకీయంగా ఒంటరిపాటుకు గురైంది. దాంతో కర్ణాటక బిజెపి ముఖ్యమంత్రి బొమ్మరు వివరణిస్తూ దేశంలోనే అతిపెద్ద సహకార పాల ఉత్పత్తిదారుల సంఘాలైన అమూల్, నందిని మధ్య సహకారం కోసం షా పిలుపునిచ్చారన్నారు. విలీనం ప్రతిపాదన లేదన్నారు. ఇదిలా ఉండగా, ఏప్రిల్ 5న అమూల్ తన ట్విటర్‌లో బెంగళూరు నగరంలో అమూల్ పాలు, పెరుగును ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించి మరోమారు అమూల్‌- నందిని విలీనంపై చర్చను లేవదీసింది. అమూల్‌లో నందినిని విలీనం చేయడం, లేదంటే కర్ణాటకలో నందినికి సమాంతరంగా అమూల్ నెట్‌వర్క్‌ను చొప్పించడం ద్వారా స్థానికంగా నందినిని ధ్వంసం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకుందని ఇప్పుడు కర్ణాటక ప్రజలు నమ్ముతున్నారు. ఈ నమూనాను తతిమ్మా రాష్ట్రాల్లో కూడా అమలు చేయడానికి కేంద్రం అడుగులేస్తోంది. కర్ణాటక రాష్ట్రం గుజరాత్ రాష్ట్రానికి ఆనుకొని లేదు. గుజరాత్, బెంగళూరు మధ్య పాల రైళ్లు కూడా లేవు. కర్ణాటక మార్కెట్‌లో చాలా కాలంగా ఉన్న ప్యాకేజి, ప్రాసెస్ చేసిన పాల ఉత్పత్తులు ఉండగా, బెంగళూరు మార్కెట్‌లో తాజా అమూల్ పాలు, పెరుగు అమ్మకాలపై స్థానిక సహకార డెయిరీలలో భయాలు కలుగుతున్నాయి. ఇది అమిత్‌షా నేతృత్వంలోని సహకార మంత్రిత్వ శాఖ నిజమైన ఉద్దేశాల గురించి తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఒక సహకార సంస్థను మరొక సహకార సంస్థ కబళించడం సహకార స్ఫూర్తికి విరుద్ధం. కర్ణాటకలోని బిజెపి ప్రభుత్వంకానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంకానీ అమూల్, నందిని విషయంలో బహిరంగంగా చెప్పేవాటి కంటే దాచిపెట్టేవే ఎక్కువ. కర్ణాటక బిజెపి ప్రభుత్వం నందినికి అనుకూలమనడం కేవలం నటన మాత్రమే. కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (కెఎంఎఫ్) బ్రాండ్ పేరు నందిని. రాష్ట్రంలోని 16 జిల్లాల్లో అత్యంత శక్తిమంతమైన యూనియన్లతో ఏర్పడ్డ ఫెడరేషన్. దాదాపు 25 లక్షల మంది రైతులు ఉపాధి పొందుతున్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.25 వేల కోట్ల టర్నోవర్ నమోదు చేసింది. దేశంలో అమూల్ తర్వాత నందిని మాత్రమే పెద్ద టర్నోటర్ కలిగి ఉంది. ఆ ఏడాది అమూల్ టర్నోవర్ రూ.65 వేల కోట్లు. ఇటీవలి అధ్యయనాల ప్రకారం దేశంలో రూ.15 లక్షల కోట్ల పాల వ్యాపారం జరుగుతోంది. దీనిలో 10 శాతం మాత్రమే వ్యవస్థీకృత రంగంలో ఉంది. పాల రంగంలో ప్రైవేటు పెట్టుబడి ప్రవేశించేందుకు అనుకూలంగా ఉండే సరికొత్త మోడల్ రావాలని ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలు ప్రతిపాదిస్తున్నాయి. 2019లో కేంద్రంలో రెండవ తడవ అధికారంలోకొచ్చిన బిజెపి సర్కారు పాల సహకార వ్యవస్థలో స్వేచ్ఛగా కార్పొరేట్ల ప్రవేశం కోసం, సహకార డెయిరీల విచ్ఛిన్నానికి సరికొత్త నమూనా అమలుకు సిద్ధమైంది. పాలల్లో ప్రైవేట్లు గరిష్ట లాభాలు పొందేందుకు ఈ నమూనా సులభతరం చేస్తుంది. భారత రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్ ప్రకారం సహకార సంస్థలు రాష్ట్రాల జాబితాలోకొస్తాయి కాబట్టి సహకార కార్యకలాపాలు రాష్ట్ర, ప్రైవేటు రెండింటిలోనూ, మూడవ రంగ స్వయంప్రతిపత్తిగా నిర్వహించబడతాయి. అవి ప్రజల ఉమ్మడి ప్రయోజనాల కోసం పని చేస్తాయి. సంస్థలో పెట్టుబడితో నిమిత్తం లేకుండా ఒక వ్యక్తికి ఒక ఓటు ఉంటుంది. వివిధ రాష్ట్రాల్లో నడుస్తున్న పెద్ద పెద్ద కోఆపరేటివ్స్‌లోకి భారీ ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించాలంటే కేంద్ర ప్రభుత్వ పాలనా పర్యవేక్షణ అసరమని తొలుత యుపిఎ సర్కారు భావించి, రాజ్యాంగానికి 97వ సవరణ చేయగా సుప్రీంకోర్టు కొట్టేసింది. కానీ కేంద్రం ఆధ్వర్యంలో బహుళ రాష్ట్ర సహకార సంఘాల ఏర్పాటుకు అనుమతించింది. సహకార వ్యవస్థలో కార్పొరేట్ల ప్రత్యక్ష, పరోక్ష పెట్టుబడి మోడీ రెండోసారి అధికారంలోకొచ్చే వరకు వేచి ఉండాల్సి వచ్చింది. కార్పొరేట్ మధ్యవర్తిత్వ, నియంత్రిత రైతు ఉత్పత్తిదారు సంస్థల ఏర్పాటుకు మూడు నల్ల వ్యవసాయ చట్టాలతో కఠోర ప్రయత్నం జరిగింది. రైతుల చారిత్రాత్మక పోరాటం కారణంగా మూడు వ్యవసాయ చట్టాలూ రద్దయినప్పటికీ రాష్ట్ర వ్యవసాయ చట్టాలలో ఇటువంటి నిబంధనలున్నాయి. పాల సహకార సంస్థలతో సహా ఇతర సంస్థల కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా వెల్లువెత్తుతున్న రైతుల ప్రతిఘటనను అధిగమించేందుకు మోడీ ప్రభుత్వం అనేక 'వినూత్న' మార్గాలను అనుసరిస్తోంది. ఈ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొంటే అమూల్ ఇతర రాష్ట్రాలకు విస్తరించడం, దాని ద్వారా ప్రైవేటు కేపిటల్ ప్రవేశం అసలు కథ బోధ పడుతుంది. 2019లో బహుళ దేశ ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం (ఆర్‌సిఇపి) చర్చల్లో ఈ ప్రక్రియను గుర్తించవచ్చు. ఆర్‌సిఇపి చర్చల్లో ముఖ్యమైన వివాదాల్లో ఒకటి న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి ప్రపంచ పాడి దిగ్గజాలు ప్రపంచ వ్యాప్తంగా పాల ఉత్పత్తులపై జీరో సెస్ ప్రతిపాదన. భారతీయ పెద్ద వ్యాపారులు అటువంటి వెసులుబాటు కోసం ఎదురు చూస్తుండగా, రైతులు దేశ వ్యాప్తంగా వ్యతిరేక ఆందోళనలు చేశారు. పలు కారణాల వలన చివరికి ఆర్‌సిఇపి నుంచి భారత్ ఉపసంహరణ జరిగింది. ఆర్‌సిఇపి ఎదురుదెబ్బ ఉన్నప్పటికీ, దోపిడీ చేయడం కోసం పాడి రంగంపై కార్పొరేట్లు ఆసక్తి పెంచుకున్నారు. ఫిక్కీ 2020లో 'భారతదేశంలో పాల రంగం అభివృద్ధి' పేరిటకొత్త సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన ప్రాసెసింగ్, మార్కెటింగ్, రైతులతో టై-అప్ పెరగాలని పేర్కొంది. 2021 వరకు సహకార విభాగం వ్యవసాయ మంత్రిత్వశాఖలో ఒక చిన్న విభాగం. అకస్మాత్తుగా మోడీ ప్రభుత్వం సహకార విభాగాన్ని కేబినెట్ మంత్రి బాధ్యతలతో స్వతంత్ర మంత్రిత్వశాఖ స్థాయికి పెంచింది. కేబినెట్‌లో రెండవ స్థాయిలో ఉన్న అమిత్‌షా ఆ విభాగానికి మంత్రి కావడం గమనార్హం. సహకార మంత్రిత్వశాఖ ఏర్పడిన రెండు వారాల వ్యవధిలో భారత పాల రంగంలో ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించడానికి ఒక ప్రైవేటు ఇన్వెస్టుమెంట్ యాక్సిలరేటర్‌ను నెలకొల్పుతున్నట్లు మోడీ ప్రభుత్వం ప్రకటించింది. ఇది పెట్టుబడిదారులతో పని చేయడానికి ఏర్పాటు చేసిన నిర్వహణ బృందమని పేర్కొంది.

# వాల్మీకులు రాజకీయంగా ఎదగాలి

**- కులాలను తీసివేయాలన్నా కలపాలన కేంద్రం చేతిలో**

**- వాల్మీకి సోదరులకు న్యాయం చేయడానికి కేసీఆర్ చెల్లప్ప కమిటీని**

**- వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని**

**- చట్టసభలో కేంద్రానికి తీర్మానం పంపితే కేంద్రంలో చలనం లేదు**

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**





వనపర్తి టౌన్, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): వనపర్తిలో నిర్వహించిన వాల్మీకి సోదరుల ఆత్మీయనంలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, వాల్మీకుల అంశాన్ని మొట్టమొదటగా 2007 అక్టోబర్07 వ తేదీన వనపర్తి లో నిర్వహించిన సమావేశంలో ఉద్యమ నాయకుడు కేసీఆర్ దృష్టికి తీసుకుని వచ్చాము. ఆంధ్ర లో ఎస్టీలుగా ఉంది తెలంగాణ లో బిసిలుగా ఎలా ఉంటారు మనం వీరిని కూడా తెలంగాణ ఏర్పాటు అయిన తరువాత చేయాలని తెలిపారు. అప్పుడు సుమారు 4 లక్షలు ఉన్నారు వీరిని ఎస్టీ జాబితాలోకి చేర్చాలని అనుకున్నారు. రాజకీయపరంగా కులాలను తీసివేయలన్నా, కలపాలన్న కేంద్రం చేతిలో ఉంటుంది. అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ చెల్లప్ప కమిషన్ ఏర్పాటు చేశారు. అధ్యయనం చేయడానికి ఇంకా సమయం కావాలి అని చెబితే మళ్ళీ సమయం పెంచారు. అధ్యయనం నివేదికను తీసుకుని 1 శాతం కన్నా తక్కువగా ఉన్నారు 6 శాతం ఉన్న ఎస్టీ రిజర్వేషన్లు ఉన్నాయి కాబట్టి 10 శాతం కు పెంచి వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని, రాష్ట్రం ప్రభుత్వం చట్ట సభల్లో తీర్మానం చేసి కేంద్రానికి పంపినా కేంద్రంలో చలనం లేదు, డిల్లీ కి కూడా వాల్మికి బోయలను పంపారు. ఢిల్లీ కి వెళ్లి తెలంగాణ ను ఎట్లా సాధించుకున్నామో అట్లాగే వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని కొట్లాడుదాం. 50 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడైనా వాల్మీకుల గురించి పట్టించుకున్న దాఖలాలున్నాయా. వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి కలపాలని మాట్లాడింది ముఖ్యమంత్రి కేసీఆర్. ప్రతిపక్షాలు మాట్లాడితే మీరు గట్టిగా సమాధానం చెప్పాలి. రేపటి తరానికి మంచి విద్యను అందించాలి, మనం చేసే పనిని పిల్లలకు నేర్పించాలి అప్పుడే పని మీద ధ్యాస పెరుగుతుంది, పెద్దలపై గౌరవం పెరుగుతుంది. తెలంగాణ వచ్చిన తరువాత భూమి ఉన్నవాళ్లు కరెంట్, నీళ్లు, పెట్టుబడులు వస్తున్నాయి మంచిగా బతుకుతున్నారు. లోకంలో ఏడా చేయలేనోడు మస్తు చెపుతారు అయ్యేది లేదు పోయేది లేదు, ఆర్థికంగా ఎట్లా ఎదుగుతామో అట్లాగే పింఛన్లు పెంచుతూ ఇస్తామని సీఎం కేసీఆర్ చెప్పారు. చెప్పిన పని చేస్తాడని ప్రజలందరు నమ్ముతారు. రైతు బంధు మినహా మిగిలిన 40 నుండి 50 లక్షల కుటుంబాలకు బీమా ఇచ్చే విధంగా ప్రభుత్వం చెప్పింది. ఆసరా పింఛన్ వారు కాకుండా మిగిలిన మహిళలకు సౌభాగ్యలక్ష్మీ ఇవ్వబోతున్నాం అనే సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ ఎంపీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి వ్యాఖ్యలు వాల్మికి బోయలను ఎస్టీ జాబితాలో కలపాలన్నదే వారి న్యాయమైన డిమాండ్, వాల్మీకి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కు దృష్టికి తీసుకెళ్లే విధంగా మంత్రి నిరంజన్ రెడ్డి ముందుటారు. తిండి గింజలు సమస్యలను ఇతర దేశాలు కరోనా సమయంలో అందరం తెలంగాణ లో మాత్రం సీఎం కేసీఆర్ మంత్రి నిరంజన్ రెడ్డి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయడం వల్ల కరోనా సమయంలో ఎలాంటి ఇబ్బందులు పడలేదు. ఈ ప్రభుత్వం మరోసారి రాబోతుంది గత మెజార్టీకి మించి ఎక్కువగా వస్తుంది అని మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. వాల్మీకి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏపార్టు అయిన తరువాత వాల్మీకి బోయాల స్థితిగతుల పైన అధ్యయనం చేసింది ఆ తరువాత రెండుసార్లు వాల్మికి బోయలను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని కేంద్రానికి నివేదికలను పంపితే కలుపకుండా అన్యాయం చేసారు. వనపర్తి లో ఆర్టీవో కార్యాలయం పక్కన 20 గుంటల స్థలం ను ఇవ్వడం జరిగింది, వివేకానంద చౌరస్తాలో వాల్మికి విగ్రహం ను ఏపార్టుకు కృషి చేసారు. వాల్మికి ఎమ్మెల్యే లేకపోయినా మా వాల్మికి అభ్యున్నతికి కృషి చేస్తున్న మీరు మా వాల్మికి బిడ్డలా భావించి ఎస్టీ జాబితాను కృషి చేయాలి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, వనపర్తి నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, రీజనల్ అథారిటీ సభ్యులు ఆవుల రమేష్, కౌన్సిలర్లు అలైఖ్య తిరుమల్, వాల్మీకి నాయకులు హరి శంకర్ నాయుడు, వేణుగోపాల్, మీడియా సెల్ కన్వేనర్ నందిమల్ల అశోక్ రవి, సునీల్, మధులత, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో భారీగా చేరికలు

**- రాజుతండా నుంచి 30 బీఆర్ఎస్ కుటుంబాలు**

**- పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో హస్తం గూటికి**




పాలేరు, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): మండలం లోని మల్లాయిగూడెం గ్రామపంచాయతీ రాజు తండాకు చెందిన 30 బీఆర్ఎస్ కుటుంబాల వారు భూక్య ఉపేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో గురువారం వీరికి పార్టీ కండువాలు కప్పి ప్రసాద్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. మీ శీనన్న కార్యకర్తలకు అండగా ఉంటారని అభయం ఇచ్చారు. ఈ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన అన్యాయం గురించి క్షేత్రస్థాయిలో వివరించి, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్లో చేరిన వారిలో భూక్య హుస్సేన్, భూక్య కృష్ణ, బాలు, తేజావత్ సంతోష్, ధరావత్ హరియా, నాగరాజు, వ డిత్య హుస్సేన్, ఉపేందర్, విక్రమ్, వాంకుడోత్ జీవన్, భూక్యాలాలు, నితిన్, హేమూల, సురేందర్ సైదులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి గోపి, బాధవత్ నరేష్, పల్లెబోయిన శ్రీనివాస్, మహేష్, లింగా నాయక్, భూక్యా మల్లయ్య, రవి, నాగేశ్వరరావు, మల్సూర్, రామారావు, శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సకల కళ వైభవం 2023 అవార్డ్ ల ప్రదానం







**- రవీంద్ర భారతి ఆడిటోరియంలో కార్యక్రమం**

**- చెలిమిల్ల కు చెందిన మూన్ వాక్ డాన్స్ స్టూడియో కొరియోగ్రాఫర్ నవీన్ మాస్టర్**

వనపర్తి టౌన్, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లో రవీంద్ర భారతి ఆడిటోరియంలో భారతీయ సకల కళ వైభవం 2023 అవార్డ్స్ ఫంక్షన్లో పెబ్బేరుకు చెందిన మూన్ వాక్ డాన్స్ స్టూడియో కొరియోగ్రాఫర్ నవీన్ మాస్టర్ స్టూడెంట్స్ పార్టిసిపేట్ చేశారు. స్టూడెంట్స్ కి బాల రత్న అవార్డు మాస్టర్ కి బెస్ట్ కొరియోగ్రాఫర్ రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లలు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తా ఆశీర్వదించి అసెంబ్లీ పంపండి

**- నకిరేకల్ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని**






రామన్నపేట, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): మండలంలోని జనంపల్లి గ్రామంలో ఏనుగు గుర్తుకు ఓటు వెయ్యాలని నకిరేకల్ బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని అన్నారు. నిజాయితీ గల పార్టీ కి ఓట్ తో పాటు నోటు కూడా ఇవ్వాలని అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో పైసలు దౌర్జన్యలు మోసాలు చేసేటోళ్లు పార్టీలు అభ్యర్ధులు గా పెట్టారు. ఇప్పుడు మీరు ఓటు వేస్తె వారి గేటు ముందు పెడ్తారు. బహుజన్ సమాజ్ పార్టీ కు ఓటు వేస్తె మీ ఇంటి దగ్గరికి వచ్చి పనిచేస్తారు. యువత మేలుకో రాజకీయాలు తెలుసుకో, నాయకత్వాన్ని నేర్చుకో పవిత్రమైన ఏనుగు గుర్తు పై ఓటు వేయాలి సిందిగా ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, మండల అధ్యక్షులు మేడి సంతోష్, మండల ఉపాధక్షులు గుని రాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహా, కార్యదర్శి బందెల అనిత, మండల మహిళ కన్వినర్ కక్కిరేణి శిరీష, గ్రామ కన్వీనర్ నవీన్, బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఎనలేని కృషిచేసిన సునీతమ్మను ఆశీర్వదించండి

**- పల్లె సంతోష్ గౌడ్**



రాజాపేట, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): మండలంలోని రఘునాథపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రచారం నిర్వహించి ముచ్చటగా మూడోసారి సునీత మహేందర్ రెడ్డి ని ఆశీర్వదించాలని రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ ఓటర్లను ఓటు అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత రఘునాథపురం గ్రామ అభివృద్ధి కోసం రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అనేక రకాలుగా గ్రామాన్ని అభివృద్ధి చేశారని అనునిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించారని దాదాపుగా 4 కోట్ల రూపాయలతో రఘునాథపురం లో చెక్ డ్యామ్ నిర్మించారని ఆలేరు నుండి రఘునాథపురం వరకు 8 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు నిర్మాణానికి చొరవ చూపారని, గ్రామంలోని అంగడిబజార్ డబల్ రోడ్డు నిర్మాణానికి 25 లక్షల రూపాయలు ఎస్డిఎఫ్ ద్వారా సిసి రోడ్లకు 25లక్షల రూపాయలు వివిధ కుల సంఘాలకు దాదాపు 30లక్షల రూపాయలు అంతేకాకుండా గ్రామంలో ఎంతోమందికి కొన్ని లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు ఎల్వోసీలు అందేలా చూశారని, ఇవే కాకుండా మరెన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించినందున గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి వారి రుణం తీర్చుకోవాలని ప్రజలను అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు కటకం స్వామి, గ్రామ ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్, గ్రామ టిఆర్ఎస్ సెక్రటరీ జనరల్ బత్యం కనకరాజు, మాజీ సర్పంచ్ రామిల్ల నరేందర్, గుర్రం సిద్ధిరాములు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కటకం వెంకటేశం, నల్ల అశోక్, భోగ రాజు,చెన్న నర్సింగరావు, కటకం చిన్న వెంకటేశం, ఎంగళ్ దాసు వెంకటేశం, సీత రామకృష్ణ, వార్డు మెంబర్లు బింగి పాండు, పులి మణెమ్మ, బత్యం బాలమణి, సిద్ధిరాములు, కలకుంట్ల కరుణాకర్, మహిళా నాయకురాలు భాగ్యమ్మ, గ్రామ టిఆర్ఎస్ యువ నాయకులు ఎర్ర శ్రీశైలం,పులి నవీన్, మిట్ట కార్తీక్ గౌడ్, తుంగ అక్షయ్, బత్తెం నాగరాజు, తండ వెంకటేష్, బత్యం కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోళ్లు పూర్తి చేయాలి



దండేపల్లి : జిల్లాలో గడువులోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు వేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాదవత్ సంతోష్ ఆదేశించారు. లింగాపూర్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. యాసంగిలో 2లక్షల 28వేల మెట్రిక్ టన్నుల ధాన్యా న్ని కోనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మండలంలోని తాళ్ళపేట, మాకులపేట, మామిడిపల్లి గ్రామాల్లో ఇటీవల ఆకాల వర్షాలతో దెబ్బతిన్న వరి పంట, మామిడితోటను ఆయన మండలస్థాయి అధికారులతో కలిసి పరిశీలించారు. నష్టపో యిన పంటల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ పద్ధతిలో సాగు చేసిన ఉత్పత్తులు వినయోగించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు, మామిడిమేళా సదస్సు పోస్టర్లను విడుదల చేశారు. జిల్లా కేంద్రంలోని వైశ్య భవన్‌లో ఆది, సోమవారాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 9 గంల వరకు రెండు రోజులు సదస్సు, మేళా నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు గోనె శ్యాంసుందర్‌రావు, బొడ్డు శంకర్, పెద్దపల్లి తిరుపతి, శ్రీనివాసరా వు, అత్తి సరోజ, కంకణాల భాస్కర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు పటిష్టమైన భద్రత

**- రాచకొండ సిపి డిఎస్ చౌహాన్**
**- ఎన్నికల నిబంధనల మీద క్షేత్ర స్థాయి సిబ్బందికి కూడా అవగాహన**
**- మాడ్గుల, యాచారం పోలీస్ స్టేషన్లు చెక్ పోస్టులను సీపీ పరిశీలించిన**





ఇబ్రహీంపట్నం, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని క్షేత్రస్థాయిలో భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించడానికి గురువారం రోజు రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్ ఐపిఎస్ మాడ్గుల, యాచారం పోలీస్ స్టేషన్ లను సందర్శించారు. అంతేకాకుండా ఇబ్రహీంపట్నం, మాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెక్ పోస్టుల ఏర్పాట్లను కూడా సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి తమ వంతు కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు. రాచకొండ పరిధిలో దాదాపు 24 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి అవసరమైన చోట్ల మరిన్ని చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. ఇప్పటి వరకూ రాచకొండ పరిధిలో జరిపిన తనిఖీల్లో దాదాపు 40 కోట్ల రూపాయల నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు వివరించారు. ఎన్నికల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలను సిబ్బందికి అందించామని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే కిందిస్థాయి సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనల మీద పరిజ్ఞానాన్ని, అవగాహనను కల్పించడానికి సిబ్బందితో సమావేశాలను కూడా నిర్వహిస్తున్నామన్నారు. రాచకొండ పరిధిలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలలో అసెంబ్లీ ఎన్నికలను ఎటువంటి అవకతవకలు జరగకుండా నిర్వహించడానికి అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పాత నేరస్థులను బైండోవర్ చేస్తున్నామని, మాడ్గుల పరిధిలో 90 మంది పైన గత ఎన్నికల సమయంలో పలు రకాల నేరాలకు పాల్పడిన వారిని ముందస్తుగా బైండోవర్ చేసినట్లు తెలిపారు. మాడ్గుల పరిధిలో ఈ ఏడాది జరిగిన ఐదు దొంగతనాల లో 4 కేసుల్ని ఇప్పటికే పరిష్కరించామని, 85 శాతం ఆస్తి రికవరీ చేసినట్టు వెల్లడించారు.

# గుండె నిండా గులాబీ జెండా

**- ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకం**
**- వ్యాపార సముదాయల వద్ద ఎన్నికల ప్రచారం**
**- ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి**
**- జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్**





వనపర్తి టౌన్, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని ప్రతిగడపకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఏదో ఒక సంక్షేమ పథకం వారి గడపకు వచ్చిందని ప్రజలందరి గుండె నిండా గులాబీ జెండా ఉందని నియోజకవర్గం ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి రాజీవ్ చౌక్ డిపో రోడ్ మీదుగా బస్టాండ్ వరకు గల వ్యాపార సముదాయాల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి వారిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు వివరిస్తూ తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తుందని అందులో భాగంగా ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా పాలన అందించడం జరిగిందన్నారు. ప్రజలకు మెరుగైన పాలనను అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం నూతన జిల్లాల ఏర్పాటు కార్యక్రమంకు శ్రీకారం చుట్టాక ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులుగా ప్రస్తుత మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పట్టుపట్టి వనపర్తిని జిల్లా కేంద్రంగా మార్చడంతో పాటు సమీకృత కలెక్టర్ కార్యాలయ భవనం ఎస్పీ కార్యాలయ భవన్ తో పాటుగా మెడికల్ కళాశాల నర్సింగ్ కళాశాల, మస్త్య కళాశాల వ్యవసాయ కళాశాల వంటి వాటిని జిల్లా కేంద్రానికి మొదటి దశలోని తీసుకురావడం జరిగిందని వారు గుర్తు చేశారు. అభివృద్ధి అంటేనే సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్న దిశగా భవిష్యత్ తరాలకు ఏం కావాలి ముందే ఊహించి అందుకు అనుగుణంగా ప్రణాళికను సిద్ధం చేసుకుని ఒక్కొక్కటిగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చారని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, రీజనల్ అథారిటీ సభ్యులు ఆవుల రమేష్, కౌన్సిలర్ పాకనటి కృష్ణయ్య, నాయకులు కృష్ణ యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, మంద రాము, భరత్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ అభ్యర్ధే

**- మంత్రి నిరంజన్ రెడ్డిని గెలిపించండి**
**- కన్మనూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం**
**- మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి**



వనపర్తి టౌన్, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): టిఆర్ఎస్ కార్యకర్తలను పార్టీ ఎల్లప్పుడు కంటికి రెప్పలా కాపాడుకుంటూ అండగా నిలుస్తుందని పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ అభ్యర్ధేనని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి అన్నారు. గురువారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కన్మనూర్ గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి ఇంటింటి ప్రచార కార్యక్రమాని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామ ప్రజలతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో పుట్టబోయే బిడ్డ మొదలుకొని పండు ముసలి వరకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక రాష్ట్రం దేశంలోని తెలంగాణని ఆమె వివరించారు. నియోజకవర్గ పరిధిలో మంత్రి నిరంజన్ రెడ్డి ఎన్నో అభివృద్ధి పనులు చేసి ముందుకు సాగుతున్నారని అలాంటి అభివృద్ధి నాయకుడికి ప్రజలందరూ మద్దతు తెలుపుతూ భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె కోరారు. ఆమె వెంట వనపర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూర్యవశం గిరి, స్థానిక నాయకులు, తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని మొదటగా వాడుకున్నది ఖిల్లా

**- కార్యకర్తలే బీఆర్ఎస్ కు పట్టుకొమ్మలు**
**- సల్కలాపూర్ గ్రామంలో ఇంటీంటి ప్రచారం**
**- మంత్రి కూతురు డాక్టర్ ప్రత్యుష**





వనపర్తి టౌన్, నవంబర్ 02 (తీన్మార్ న్యూన్): వనపర్తి కేంద్రంలోని సల్కాలపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారంలోని భాగంగా వ్యవసాయ శాఖ మంత్రి కూతురు డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 10 ఏండ్ల కాలంలో దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, రాష్ట్ర ప్రజలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని, కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కూతురు డాక్టర్ ప్రత్యూష అన్నారు. ఖిల్లా ఘనపురం మండలంలోని సల్కలాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించి, గురువారం ఉదయం గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఆమె ఇంటీంటి ప్రచార కార్యక్రమంను నిర్వహించారు. సీఎం కేసీఆర్ సహకారంతో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి పథంలో నిలపారన్నారు. వనపర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నీ భారీ మెజార్టీటి తో గెలిపించి ఆశీర్వదించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు విక్రం నారాయణదాసు కిట్టు, నాయకులు, మహిళా నాయకులు కవిత, తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ గూటికి వలసల పర్వం

**- మంత్రి సమక్షంలో పార్టీలో చేరికలు**
**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



వనపర్తి టౌన్, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): నియోజకవర్గ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను చూసి స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి మండల పరిధిలోని నాచహళ్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కావలి రాములు, బీఆర్ఎస్ పార్టీ శిక్షణ తరగతుల జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్, టిడిపి పార్టీలకు చెందిన 15 మంది నాయకులు గురువారం జిల్లా పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన సంఘం అధ్యక్షుడు చిట్యాల రాము, సర్పంచ్ భాగ్యలక్ష్మి, మనోహర్, వెంకటేష్, శివ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో జరిగే పలు అంశాలపై చర్చ మరియు అవగాహన







భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యదాద్రి భువనగిరి జిల్లా మరియు జిల్లా పరిపాలన యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో శిశు సంరక్షణ – నేటి సమాజంలో జరుగుతున్న అనాగరిక చర్యలు, వాటి పర్యావసణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు అంశాలపై చర్చను నిర్వహించారు. ఈ చర్చలో పాఠశాలలో బోధనా పద్ధతి మార్పు రావాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఊయల వ్యవస్థను పటిష్టపరిచాలని, సినిమాలలో కూడా అశ్లీలత్వాన్ని తగ్గించాలని, ప్రజలతో మమైకం అయ్యే అంగన్వాడీ, ఆశావర్కర్లు మరియు సంఘసేవా సభ్యులు తరుచుగా గర్భిణీ స్త్రీల కుటుంబముతో సంప్రదిస్తూ పేద వారికి భరోసా కల్పిస్తూ ఉండాలని, శిశు హత్యలు జరుగకుండా, పిండ నిర్ధారణ పరీక్షలు జరుగకుండా పోలీసు సంబంధిత వ్యవస్థలు నిరంతర నిఘా ఉంచాలని,బాల్య వివాహాలు జరుగకుండా నిరోదించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఇటీవల కాలంలో జరిగిన నవజాత శిశువులను కుక్కలు నోటికి కరుచుకొని పోవటం నేటి సమాజ నాగరిగతకు పెను సవాల్ అని తెలిపారు. కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.మారుతి దేవి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి శిశు అమ్మకాలను, బ్రూన హత్యలను ఆపాలని ఇలాంటి చర్చలు అనేకంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి కె.మురళి మోహన్ మాట్లాడుతూ సంఘములో జరుగుతున్న ఈ అనాగరిక చర్యలపై సరైన చర్చ జరిగింది యంత్రాంగాన్ని తద్వారా ప్రజలను జాగ్రతం చేయటానికి ఈ కార్యక్రమం నిర్వహించటం జరిగిందని తెలిపారు. దీనికై న్యాయ సేవ సంస్థ అవగాహన సదస్సులు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. కవిత, భువనగిరి ఎసిపి వెంకట్ రెడ్డి, డియంహెచ్ఒ పరిపూర్ణచారి, ఐఎంఎ అధ్యక్షులు డా.విజయ భార్గవ్, స్త్రీ శిశు సంక్షేమ అధికారిని అన్నపూర్ణ, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య, డిసిపిఒ సైదులు, పబ్లిక్ ప్రాసెక్యూటర్స్ శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, డాక్టర్లు, సఖీ సెంటర్ డా. ప్రమీల, అడ్మిన్ లావణ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్, మరియు పారా లీగల్ వాలంటీర్లు ముక్త కంఠంతో శిశు భ్రూణ హత్యలు, బాల్య వివాహాలు నిరోదించాలని మానవ నాగరికతకు ఒక అర్థం చేకూరాలని తెలిపారు. కార్యక్రమంలో వర్చువల్ విధానంలో పోలీసు యంత్రాంగం, డాక్టర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, సి డబ్ల్యూ సి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కందాళకు అపూర్వ స్వాగతం

**- మీ బిడ్డ మీ దగ్గరకు వచ్చాడు**
**- మరో అవకాశం ఇవ్వండి అన్ని పనులు చేసి చూపిస్తా**
**- పార్టీలకు అతీతంగా ఓట్లు వేయాలని పిలుపు**







పాలేరు, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): నేను మీ బిడ్డను పార్టీలకు అతీతంగా ఓట్లు అడగడానికి వచ్చా...మరో సారి ఆశీర్వదించండి ...మీ కష్ట, సుఖాల్లో అండగా ఉంటాను అని పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. కూసుమంచి మండలం భగవత్ వీడు, సొమ్లాతండా, సిత్లితండా, మందడి నరసయ్యగూడెం, బికారి తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలు కందాల అధ్వర్యంలో బీఆర్ఎస్ కండువా కప్పుకొని పార్టీలోకి చేరారు. ప్రచారంలో అయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో వచ్చినప్పుడు మీకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన, త్వరలో మీరు అడిగిన ప్రతి ఒక్క పని చేస్తాను. పాలేరు నియోజకవర్గం లోని ప్రతి ఊరు నా సొంత ఊర్లు, నేను మీ బిడ్డను, మీరు ఎప్పుడొచ్చిన, ఎక్కడికొచ్చిన, ఏం కావాలన్నా చేసేది మీ ఉపేందర్ రెడ్డి ఒక్కడు మాత్రమే అన్నారు. ఈరోజు తండాలను పంచాయతీలుగా మార్చి మనల్ని మనమే పాలించుకునే అవకాశం కల్పించింది ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని అడిగారు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదల సంక్షేమం కోసమే నిలబడిన ప్రభుత్వం మనది అన్నారు. అర్ధ రాత్రి నాకు కాల్ చేసినా మీ కోసం వస్తాను. కానీ వేరే వాళ్ళు ఇక్కడికి వచ్చి చేస్తాం అంటున్నారు. అలాంటి వారు ఇక్కడ ఉంటారా మీరే ఆలోచించాలి అన్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపిస్తే ఇక్కడే ఉండి మీ రుణం తీర్చుకుంటాను అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఎండీ అసిఫ్ పాషా, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి నామినేషన్లు ప్రారంభం






భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): నేటి నుండి ప్రారంభమయ్యే నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని అధికారులందరూ పకడ్బందీగా నిర్వహించాలని ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి సూచించారు. గురువారం ఆయన ఆలేరు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వివిధ టీముల నోడల్ అధికారులతో సమావేశమై రేపటి నుండి చేపట్టబోయే నామినేషన్ల స్వీకరణ కార్యక్రమఏర్పాట్లను సమీక్షించారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# గాంధీ భవన్ లో రేవంత్ రెడ్డి ఫోటో దగ్ధం

**- పెద్ద ఎత్తున నిరసన తెలిపిన ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ శ్రేణులు**
**- దండెం రాంరెడ్డి కి రావాల్సిన కాంగ్రెస్ టిక్కెట్ రేవంత్ రెడ్డి అమ్ముకున్నాడని నిరసన**
**- టిక్కెట్ విషయంలో పునరాలోచన జరుపుతాము**
**- అభ్యర్థి మార్పు అవకాశం ఉంది అని ఏఐసీసీ నేత నుండి ఫోన్ కాల్**





ఇబ్రహీంపట్నం, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దండెం రాంరెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున 5000 మందికిపైగా గాంధీభవన్ కు చేరుకొని, కాంగ్రెస్ టిక్కెట్ ను దండెం రాంరెడ్డి కి ఇవ్వాలి అని పెద్ద ఎత్తున ఆందోళన చేసారు. డబ్బుకు అమ్ముడుపోయిన గజదొంగ రేవంత్ రెడ్డి అంటూ రేవంత్ రెడ్డి ఫోటోను దగ్ధం చేయడం చేసారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఏఐసీసీ నేత బోసురాజు ఫోన్ కాల్ చేసి టిక్కెట్ విషయంలో పునరాలోచన జరుపుతామని, అభ్యర్థి మార్పు ఉండే అవకాశం ఇంకా ఉంది అనడంతో ధర్నా ను విరమించారు. దండెం రాంరెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం మరొకసారి పునరాలోచన చేసి నాకు బిఫామ్ ఇవ్వాలని అన్నారు. 5 రోజుల క్రితం ప్రకటించిన లిస్టులో ఆ రోజు మధ్యాహ్నం వరకు నా పేరు ఉంది కానీ రేవంత్ రెడ్డి డబ్బుకు అమ్ముడు పోయి నా పేరు రాకుండా, మల్ రెడ్డి పేరును ప్రకటించారు అన్నారు. ఈ విషయంలో 8 కోట్లు లావాదేవీలు జరిగాయి అన్నారు. పార్టీ రాష్ట్రంలో ఎక్కడ ఏ సభ ఏర్పాటు చేసిన విజయవంతం చేసేందుకు వేలదిగా జనాలను తరలించానని, 20 ఏళ్లుగా ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ నుండి ఈ రోజు రాష్ట్ర స్థాయి నేతగా పార్టీ కోసం శ్రమించానని, కార్యకర్తలకు వారి కుటుంబ సభ్యులకు ఏ ఆపద వచ్చిన అండగా ఉన్నానని, ఎన్నికలు వస్తున్నాయి అని 5,6 నెలల ముందు వచ్చి అవతల పార్టీ నీ గెలిపించి పోయే వ్యక్తికి ఈరోజు డబ్బుకు అమ్ముడుపోయి టిక్కెట్ ఇచ్చాడు అని అన్నారు. పార్టీ అధికారంలో లేకున్నా మా రక్తం దారబోసి పార్టీని కాపాడుకున్నాం మా కార్యకర్తల రక్తంతోని ఆడుకున్నాడు పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి అని అన్నారు. మరొకసారి పార్టీ పెద్దలు పునరాలోచన చేసి నన్ను అభ్యర్థిగా ప్రకటించాలని, కచ్చితంగా గెలిచి గాంధీ భవన్ కు వస్తాను అన్నారు. లేని పక్షంలో కాంగ్రెస్ రెబల్ గా నేను కచ్చితంగా పోటీ చేస్తాను అన్నారు.

# కారు జోరు...పార్టీలోకి భారీగా చేరికలు

**- బొందుగుల నుండి పద్మశాలి, ముదిరాజ్ సంఘం నాయకులు**
**- 150 మందికి పైగా చేరిక, సాధారంగా ఆహ్వానం**
**- డీసీసీబీ చైర్మన్ మహేందర్ రెడ్డి**



రాజాపేట, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): కారుజోరు కొనసాగుతున్నది నిత్యం వందలాది మంది చేరికతో గులాబీ పార్టీ గుబలిస్తున్నది. ఇప్పటికే ప్రతిపక్ష పార్టీలను వీడి వేలాదిగా గులాబీ గూటికి చేరగా, తాజాగా గురువారం మండలంలోని బొందుగుల గ్రామానికి చెందిన పద్మశాలి, ముదిరాజ్ సంఘం నాయకులు 150 మంది డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలు,కుల సంఘాల నాయకులు బీఆర్ఎస్ లో చేరుతున్నారని, బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలను ప్రజలునమ్మేస్థితిలో లేరని గొంగిడిసునీత మహేందర్ రెడ్డి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తిరాజిరెడ్డి, ఎంపీపీ గోపగానిబాలమణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగరాజు, కొమ్ము పాండు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ లో గంజాయి పట్టివేత



జవహర్ నగర్, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్ పై అక్రమంగా గంజాయిని తరలిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం బాలాజీ నగర్ కు చెందిన చిట్టి బాబు (32), అర్జున్(35) అక్రమంగా గంజాయిని తరలిస్తుండగా పోలీసుల తనిఖీల్లో 200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు, గంజాయిని విక్రయించడం చట్టరీత్యా నేరమని గంజాయి విక్రతలకు కఠిన శిక్షలు వేస్తామని, గంజాయి ఎవరైతే అక్రమంగా తరలిస్తారో వారిపై ప్రత్యేకంగా నిఘా ఉంటుందని, పీడీ యాక్టులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎంతో నైపుణ్యంతో గంజాయి విక్రతను పట్టుకున్న ఎస్ఐలు లక్ష్మణ్, అనిల్ కుమార్యాదవ్ లను సీఐ సీతారామ అభినందించారు.

# లిక్కర్ దందా కి చెక్.....వెరిట్ యాప్ ఓపెన్

**- మార్గదర్శకాలు జారీ చేసిన ఎన్నికల కమిషన్**
**- క్యూఆర్ కోడ్ స్కానింగ్ తో పూర్తి వివరాలు**



భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ననుసరించి అక్రమ మద్యం అరికట్టడంలో భాగంగా మద్యం యొక్క వాస్తవికతను తెలుసుకోవడానికి వేరిట్ యాప్ రూపొందించబడిందని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వేరిట్ యాప్ ద్వారా మద్యం బాటిల్ తెలంగాణ రాష్ట్రానికి చెందినదా కాదా తెలుసుకోవచ్చునని, లిక్కర్ బాటిల్ పై క్యూ ఆర్ కోడ్ ఉంటుందని, దానిని స్కాన్ చేస్తే బాటిల్ ఏ ప్రాంతానికి చెందినదో తెలుసుకోవచ్చునని, నాన్ డ్యూటీ లిక్కర్, నకిలీ లిక్కర్ తెలుసుకోవచ్చునని తెలియచేస్తూ వేరిట్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపారు. అక్రమ గోదాములు, దంపులు, మద్యం అక్రమాలకు సంబంధించి టోల్ ఫ్రీ 1800-425-2523 నెంబరుకు ఫిర్యాదు చేయవచ్చునని ఆయన అట్టి ప్రకటనలో తెలిపారు.

# రోజు రోజుకు పెరుగుతున్న బిఆర్ఎస్ లో చేరికలు

**- యాచారం మండలంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లో భారీ చేరికలు**



ఇబ్రహీంపట్నం, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ లో చేరికలు మరింత ఊపందుకున్నాయి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, యాచారం మండలంలోని తమ్మలోనిగూడ గ్రామం నుండి కాంగ్రెస్, వివిధ పార్టీలకు చెందిన 150 మంది నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో గ్రామ, మండల శాఖల ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. ధర్మన్నగూడ గ్రామం నుండి 80 మంది కాంగ్రెస్ వివిధ పార్టీల నుండి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో గ్రామ మండల శాఖ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఢిల్లీకి చేరిన కలశాలు

**- విజయవంతమైన మేరీ మాటి మేరా దేశ్**











ఖమ్మం జిల్లా ప్రతినిధి, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): ఖమ్మం జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు ప్రోగ్రాం అధికారి కమరతపు భానుచందర్ సాకరంతో ప్రజ్వల యువజన సంఘం యువత ఖమ్మం తరపున ఢిల్లీలో జరిగిన మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. కేంద్ర పర్యాటక, సంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి ఈరోజు ఢిల్లీలో ఆయన క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కతో సత్కరించారు. ఈ సందర్భంగా ఖమ్మం యువతను కిషన్ రెడ్డి అభినందించారు. దేశానికి యువత ఆదర్శంగా నిలుస్తున్నారు. అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ విధంగా యువతకి పలు సూచనలు చేశారు. ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య యువజన సంఘం కార్యక్రమాలను కిషన్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నీరజ, చింతమాల పాపయ్య, అబ్బురి హరీష్ గుడిమల్ల మధు, బానోత్ బాబు, జెట్టి లోకేష్, గాంధీ, అశోక్, సాయికృష్ణ, సూర్యనారాయణ, ఉదయకిరన్, శ్రీకాంత్, చరణ్ శ్రీనిక, గణేష్, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు ఓటు వేస్తే పేద ప్రజలకు న్యాయం

**- ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే సుమలత**



రాజాపేట, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే పేద ప్రజలతో పాటు అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే సుమలత అన్నారు. రాజపేట మండలం బొందుగుల గ్రామంలో గడప గడపకు బొట్టు పెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 6 గ్యారెంటీలను, ఎన్నికల మేనిఫెస్టో గ్రామస్తులకు వివరించుకుంటూ బొట్టు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్ చైర్మన్ కాలే సుమలత, మండల ప్రధాన కార్యదర్శి మసిరెడ్డి సురేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బాల్ల శ్రీకాంత్, మార్ల సిద్దేశ్వర, మల్లేశం, పుట్ట శేఖర్, కొత్త మల్లయ్య, ముక్క లక్ష్మయ్య, యువజన నాయకులు విజయకృష్ణ, మహేష్, భారీ ఎత్తున మహిళలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సర్వీసుల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

**- ఫామ్ 12- డి ద్వారా వినియోగించుకోవాలి**





భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): అత్యవసర సర్వీసులకు చెందిన సిబ్బందికి ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సౌకర్యం కల్పించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కె.జెండగే తెలిపారు. గురువారం అత్యవసర విభాగాలకు చెందిన అధికారులతో ఆయన సమావేశమై మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అత్యవసర సర్వీసులలో విధులు నిర్వహిస్తూ తమ ఓటు హక్కును వినియోగించుకోలేని వారు కూడా ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఎన్నికల కమిషన్ ఫారమ్ 12 -%ణ% పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సౌకర్యం కల్పించబడం జరిగిందని తెలిపారు. కార్యాలయాలలో నోడల్ అధికారులను నియమించుకొని సిబ్బందికి ఫామ్ 12 D ఇవ్వాలని, అందులో పార్ట్-1 లో ఉద్యోగుల సమాచారం వారి సంతకం, పార్ట్-2 లో అత్యవసర విభాగాలకు చెందిన వారని సంబంధిత నోడల్ అధికారి ధ్రువీకరించి ఈ నెల 3 వ తేదీ నుండి 8వ తేదీ లోపు సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు పంపాలని తెలిపారు. అనంతరం సిబ్బందికి వారి రిటర్నింగ్ అధికారి కార్యాలయము, తేదీ, సమయం సూచిస్తూ మెసేజ్ వస్తుందని, తద్వారా ఆ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెలిసిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును వినియోగించుకోవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శేఖర్ రెడ్డి, ఫైర్ అధికారులు జయకృష్ణ, అశోక్, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్, విద్యుత్ శాఖ డీఈ సత్య ప్రకాష్, వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ వినోద్, మీడియా విభాగానికి సంబంధించి జిల్లా పౌర సంబంధాల అధికారి పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 5వేల కోట్లతో ఆలేరు అభివృద్ధి

**- కాంగ్రెస్ కు ఓటేస్తే బురదలో వేసినట్టే**
**- ఆలేరులో బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం**
**- డీసీసీబీ చైర్మన్ మహేందర్ రెడ్డి**



రాజాపేట, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి రాజాపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఒక ఓటు బీఆర్ఎస్ కు వేసి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించారు. ఆలేరు నియోజకవర్గంలో 5 సంవత్సరాలలో రూ5వేల కోట్లతో సిసి రోడ్లు, కుల సంఘాల భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, కాంగ్రెస్ పార్టీకి కూడా ఒక ఓటు వేశారు కానీ ఆలేరు నియోజకవర్గంలో ఒక లక్ష రూపాయల పని చేయలేదని రాజపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు మండలానికి ఒక్క రూపాయి అయినా అభివృద్ధి పనులకు నిధులు తెచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే మురికి కాలువలో వేసినట్లే అని, కాంగ్రెస్ పార్టీ గెలిచే పరిస్థితి లేదని కాంగ్రెస్ ఓటు వేసే పది సంవత్సరాల ఆలేరు అభివృద్ధి వెనక్కి పోతుందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తిరాజిరెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రామ్ రెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి, సంధిల భాస్కర్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సట్టు తిరుమలేష్, గుర్రం నరసింహులు, మహిళా అధ్యక్షురాలు బాలలక్ష్మి, జస్వంత్, వీరేశం, ఠాకూర్ ధర్మేంద్ర సింగ్, గంధమల్ల సురేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా చిలకరాజు శ్రీను ఎన్నిక




నేరేడుచర్ల, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): ఈనెల 29,30న హైదరాబాదు నందు జరిగిన ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల్లో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్న నేరేడుచర్లకు చెందిన చిలక రాజు శ్రీను ను అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ కు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో జరిగిన ఏఐవైఎఫ్ ద్వితీయ రాష్ట్ర మహాసభలలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర ఆధ్వర్యంలో తనను రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో ఉద్యమాలు కొనసాగిస్తూ, ఉచిత విద్య వైద్యం ఉపాధి హక్కుల కోసం నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై స్పందిస్తూ ఆ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని యువతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. రానున్న రోజుల్లో ఏఐవైఎఫ్ సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఏఐవైఎఫ్ రాష్ట్ర మరియు జిల్లా కమిటీకి, సిపిఐ జిల్లా మరియు నేరేడుచర్ల నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# నల్గొండ రాజకీయాలను దిశ నిర్దేశం చేసే సత్తా ముస్లిం మైనారిటీ లకి ఉన్నది

**- ఉమ్మడి నల్లగొండ జిల్లా ముస్లీం మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ నజీర్**
**- మైనారిటి మేలుకో నీ హక్కులు తెలుసుకో పోస్టర్ ఆవిష్కరణ**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): యునైటెడ్ ముస్లిం మైనారిటీ హక్కుల సంస్థ ఆధ్వర్యంలో మైనారిటీ మేలుకో నీ హక్కులు తెలుసుకో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ తాజుద్దీన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ముస్లిం మైనార్టీల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదు, ద్వితీయ శ్రేణి పౌరులుగా ద్వంద వైఖరి అభిలంబిస్తూ, ముస్లిం సమాజాన్ని అభివృద్ధి పరచక కమిటీల మీద కమిటీలు వేస్తూ కాలయాపన చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాయి అని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ, ముస్లింలకు న్యాయం జరగాలంటే ఎప్పుడైతే వారికి రాజకీయాలలో వాటా లభిస్తుందో అప్పుడే వారికి సరైన న్యాయం జరుగుతుందని, రాజకీయ పార్టీలు ముస్లింలకు తగినటువంటి ప్రాముఖ్యత కల్పించి, వారికి 10 నుండి 14 సీట్లు కేటాయించాలని అన్నారు. తమ సంస్థ, విద్యార్థులు ఉద్యోగులు మరియు అనగారిణ వర్గాల కోసం వారి హక్కుల కోసం ఎల్లప్పుడు పోరాడుతూనే ఉంటుందని, ఈ యొక్క సంస్థ తమ సేవలను విస్తరింపజేస్తుందనీ, ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్నా ఈ సంస్థ ముందు ఉండి వారికి చేయూత అందిస్తుందని అన్నారు. అనంతరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ నజీర్ మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గంలో రాజకీయాలను దిశా నిర్దేశం చేసే సత్తా మా మైనార్టీ ప్రజలకు ఉన్నది ఈరోజు నల్గొండ నియోజకవర్గంలో మా మైనార్టీల ప్రజల ఓట్లతోనే గెలిచిన నాయకులు ఉన్నారు. గెలిచిన తర్వాత కనీసం మా వాడల్లోకి రాని నాయకులను మా సమస్యలను గాలికి వదిలేసిన నాయకులను మేము ఎందుకు గెలిపించాలి అని అన్నారు. ఈరోజు నల్గొండ నియోజకవర్గంలో బలమైన మైనార్టీ ప్రజల ఓట్లు ఉన్నచోట కనీసం మా నాయకుల విగ్రహం లేకపోవడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. మా డిమాండ్స్ నెరవేరుస్తామని హామీ ఇచ్చిన వారికి తమ మద్దతు ఉంటుందని, లేనిచో తమ సంస్థ నుండే ఒక అభ్యర్థిని బరిలోకి దింపుతామని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ జావిద్ అలి, జనరల్ సెక్రెటరీ షేక్ సద్దాం, జిల్లా జాయింట్ సెక్రటరీ బషిరుద్దీన్, గయాజ్, మరియు సంస్థ పట్టణ కమిటీ సభ్యులు అబ్దుల్ మజీద్, ఎండి యూనుస్, జలీల్, నయీం, అజ్మత్, నూర్ భాషా, జిల్లా కమిటీ మెంబర్ ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్..

**- ఈ నెల 5న మాదిగల యుద్ధాభేరి**
**- జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ పిలుపు**



భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): ఈ నెల 5 న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ దగ్గర మాదిగల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో యుద్ధభేరి మహా సభ ను జయప్రదం చేయాలని మాదిగలకు మాదిగ ఉపకులాలకు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమానికి సంబందించిన కరపత్రాలను యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ సభ్యులు చిలకమర్రి గణేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లూరు వెంకటేష్ మాదిగ పాల్గొని కరపత్ర విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణను చేస్తామని చెప్పిన బీజేపీ పార్టీ అధికారులకు వచ్చి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇంతవరకు ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించలేదని మండిపడ్డారు. బిజెపి పార్టీ మాదిగలను మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అగ్రభాగాన ముందుండి కొట్లాడిన మాదిగలకు విషయంలో అన్ని రాజకీయ పార్టీలు మోసపూరిత ధోరణి అవలంబిస్తున్నాయని, జనాభా ప్రాతిపదికన ఈ రాష్ట్రంలో 70 లక్షలకు పైగా ఉన్న మాదిగలకు 20సీట్లను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు అధికార దాహమే లక్ష్యంగా పార్టీలు చేస్తున్నటువంటి కుట్రలను ఎమ్మార్పీఎస్ పక్షాన రాబోయే ఎన్నికల్లో ఎదుర్కొని మాదిగలను మాదిగ ప్రతినిధులను అగ్రభాగాన నిలిపే నిలిపేందుకు ఎమ్మార్పీఎస్ కృషి చేస్తుందని వారు తెలిపారు. ఇందులో భాగంగానే నవంబర్ 5వ తేదీన మాదిగల కార్యచరణలను ప్రకటించబోతున్నామని వారు తెలిపారు. అన్ని పార్టీలు మాదిగ డిక్లరేషన్ ప్రకటించాలి. ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించాలని బిజెపి పార్టీని డిమాండ్ చేశారు. అన్ని పార్టీలు రిజర్వుడు స్థానాలలో 13, జనరల్ స్థానాలలో 10 సీట్లు మాదిగలకు కేటాయించాలి. డప్పు, చెప్పులకు పెన్షన్ ప్రకటించాలి.దళిత బందులో మాదిగల వాట ప్రకటించాలి. సాంఘిక సంక్షేమ యూనివర్సిటీ ప్రకటించాలి అన్ని పార్టీలు తాము అదికాలోకి వస్తే ఉప ముఖ్యమంత్రి పదవి మాదిగలకు ఇస్తామని హామి ఇవ్వాలి. ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టాన్ని శక్తివంతంగా అమలు చెయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంగాపురం రాములు, గుండాల మండల అధ్యక్షులు నత్తి కృష్ణ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వంగపల్లి ఉప్పలయ్య, బొట్ల మంగపతి, జన్నరపు జీవన్, కొల్లూరి ఐలయ్య, వంగపల్లి శ్రీకాంత్, గోపి రాజు, బొట్ల అజయ్, బోగరం క్రాంతి, కుమ్మరికుంట్ల వేణు, తదితరులు పాల్గొన్నారు.

# కేదారి దంపతుల చేరికతో కాంగ్రెస్ కు మరింత బలం

**- బీర్ల ఐలయ్య**





రాజాపేట, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): రాజాపేట మండల కేంద్రానికి చెందిన స్వాతి చికెన్ సెంటర్ కేదారి నమిలే కేదారి నరసమ్మ గౌడ్ దంపతులు తన అనుచరులు మరియు వైఎస్ఆర్సిపి మండలాధ్యక్షుడు రా%శీ%గల శీను, సింగల్ విండో మాజీ డైరెక్టర్ సుదర్శన్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు 200 మంది తో కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కేదారి నరసమ్మ దంపతుల చేరికతో రాజపేట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయ్యిందని మండలంలో కూడా కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని శక్తిగా మారిపోయిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా కేదారి నర్సమ్మ దంపతులు రాజపేటలో చేస్తున్న సేవ కార్యక్రమాలు ఆదర్శంగా ఉన్నాయని అజాతశత్రువు అయిన ఆ దంపతులు పార్టీలో చేరడం సంతోష తగ్గ, గర్వించదగిన విషయం అన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన బిఎన్ఆర్ ట్రస్ట్



యాచారం, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): నందివనపర్తి గ్రామానికి చెందిన రెడ్డమోని వెంకటయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఎన్ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ శేఖర్ రెడ్డి అక్కడికి చేరుకొని పార్థివ దేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం కొరకు తన వంతు ఆర్థికంగా రూ.10,000/- రూపాయలు అందజేసారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థులకు అండగా ఎల్లపుడూ బిఎన్ఆర్ ట్రస్ట్ అండగా వుంటుందని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు కొంగళ్ళ జోగిరెడ్డి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ అడిషనల్ సెక్రటరీగా మంచాల లింగస్వామి



భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్నికలు గురువారం జిల్లా కేంద్రం లో ఎస్ వి హొటల్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ భువనగిరి డివిజన్ అడిషనల్ సెక్రటరీగా మంచాల లింగస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జిల్లా నాయకులు. ఇంజ మహేష్ మాదిగ ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో, ఎస్సీ ఎస్టీ నాయకులు సగ్గు బాబురావు, ముక్క శ్రీనివాస్, యాకూబ్ స్వామి, గూడూరు స్వామి, తదితరులు పాల్గొన్నారు. మంచాల లింగస్వామి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులందరికీ, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆక్వారంగం.. ఆశాభంగం..!



అమలాపురం:కొంతకాలంగా విదేశాలకు ఎగుమతుల్లేక, గిట్టుబాటు ధరల్లేక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ఆక్వా రైతులకు ప్రభుత్వం తాజాగా మరో ఝలక్ ఇచ్చింది. రొయ్యల చెరువులకు ఇప్పటివరకు అందిస్తున్న విద్యుత్తు రాయితీని ఈ-ఫిష్ సర్వే ఆధారంగా ఎత్తివేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. దీని ఆధారంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా సగంపైగా ఆక్వా సర్వీసులకు ఫిబ్రవరి నుంచి విద్యుత్తు రాయితీని ఎత్తి వేశారు. తాజా నిర్ణయంతో రైతులు ఆందోళన బాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు. రెండుమూడు నెలలుగా క్షేత్ర స్థాయిలో సచివాలయ మత్స్యశాఖ సహాయకులతో ఈ-ఫిష్ సర్వే నిర్వ హించి, దాని ఆధారంగా విద్యుత్తు రాయితీకి అర్హులైన రైతుల జాబితా రూపొందించి, వారికి మాత్రమే రాయితీ వర్తింపజేయాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా సర్వే నంబర్ల ఆధారంగా అక్కడ సాగవుతున్న పంటను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆక్వా జోన్‌లో ఉండి, నిబంధనలకు అనుగుణంగా సాగవుతున్న రొయ్యల చెరువులను మాత్రమే సిబ్బంది ఆన్‌లైన్ చేశారు. దీంతో ప్రభుత్వం మంజూరు చేసిన అనుమతుల ప్రకారం సాగవుతున్న చెరువులకు మాత్రమే రాయితీ వర్తింపచేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా సాగవుతున్నచెరువులకు రాయితీ తొలగించనున్నట్లు తెలుస్తోంది. ఆక్వా చెరువులకు అనుమతులు, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు మత్స్యశాఖ సిబ్బంది పని. నెలకిందట వరకు నిర్వహించిన గ్రామసభల్లో ఆక్వా జోన్ పరిధిలోకి వచ్చిన సర్వే నంబర్ల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదుచేసినా గెజిట్ ఇప్పటికీ విడుదల చేయలేదు. గతంలో కొందరు అధికారులు ఇష్టారీతిన తప్పుడు సర్వే నంబర్ల ఆధారంగా అనుమతులు మంజూరు చేయగా.. అక్రమంగా అనుమతులు పొందిన రైతులు ఈ-ఫిష్ సర్వేలో అడ్డంగా దొరికిపోయారు.

దీంతో రాయితీ కోల్పోయి లబోదిబోమంటున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా ఆక్వా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను వర్తింపజేయాలనే ఉద్దేశంతో గతంలోనే పంచాయతీ కార్యాలయాల వద్ద ఆక్వా జోన్ల విస్తీర్ణం, కొన్ని గ్రామాలను ఆక్వా జోన్ల పరిధిలోకి తీసుకొచ్చే విషయమై గ్రామసభలు నిర్వహించారు. దీనికి కూడా నిబంధనలు విధించారు. కొత్త ప్రాంతాన్ని ఆక్వా జోన్ పరిధిలోకి తీసుకురావాలంటే అక్కడ 60 శాతం వ్యవసాయేతర భూములు కానీ, రొయ్యల చెరువులుగానీ ఉంటేనే వెసులుబాటు ఉంటుంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా నిర్వహించిన గ్రామసభల వల్ల పెద్దగా ప్రయోజనం చేకూరలేదనే అభిప్రాయం రైతుల నుంచి వ్యక్తమయ్యింది.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



సిద్దిపేట : ఇల్లు లాగే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండా అందరూ దోమతెరలు వాడాలని డీఎంహెచ్‌వో కాశీనాథ్ సూచించారు.సిద్దిపేట పట్టణంలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట నర్సింగ్ కళాశాల ఆవరణలో ఆయన మలేరియా అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ప్రజలకు అవగాహన కల్పించేలా మలేరియా వ్యాధి నివారణ కోసం చేపట్టే చర్యల గురించి నినదిస్తూ, పాత బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాశీనాథ్ మాట్లాడుతూ జ్వరం, చలి, వణుకుతో కూడిన తీవ్రమైన జ్వరం, తలనొప్పి, రోజు విడిచి రోజు జ్వరం రావడం, లక్షణాలు ఏమైనా ఉన్నట్లయితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి రక్త పరీక్ష చేయించుకోవాలని, ఒకవేళ మలేరియా కనుక నిర్ధారణ అయితే పూర్తి చికిత్స పొందాలని కోరారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పనికిరాని పాత్రలు, టైర్లు, బకెట్లు, పూలతొట్లు మొదలగునవి ఇంటి పరిసరాలలో లేకుండా చూడాలని, ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించి, నీటి నిల్వలను శుభ్రపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగామ్ అధికారి డాక్టర్ ప్రభాకర్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సునీత, డెమో నవీన్, సిబ్బంది మదన్, కొండయ్య, చక్రధర్, శ్రీనివాసరెడ్డి, రాజమల్లు, రవి, కోటేశ్వర్‌రావు, బాలరాజేశం, రాజ్, శ్రీనివాసరావు, ప్రభు, ఆంజనేయులు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ బిజెపి అభ్యర్థిగా చల్లా శ్రీలత రెడ్డి



నేరేడుచర్ల, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల టౌన్ చెందిన వ్యక్తి చల్లా శ్రీలత రెడ్డి కి బిజెపి అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ కేటాయించడం, సంతోషకరం శ్రీలత రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ టికెట్ కేటాయించడం చాలా ఆనందంగా ఉందని నియోజకవర్గంలో ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి ప్రత్యక్షంగా సేవ చేయడంకి వచ్చిన యువతకు విద్యా వైద్యం అన్ని వర్గాల ప్రజలకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తా నేరేడుచర్ల మండల గ్రామ నాయకులు బిజెపి నాయకులు శీలత రెడ్డికి టికెట్ రావడంతో సంబరాలు నిర్వహించారు.

# కాంతమ్మను పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు



**- ఆర్థిక సహాయం చేసిన రామసహాయం మాధవి రెడ్డి**

పాలేరు, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండలం రాజు తండాకు చెందిన భూక్యా కాంతమ్మకి కొన్ని రోజుల క్రితం వెన్నుముక శస్త్ర చికిత్స జరిగింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి రాజుతండా వెళ్లి కాంతమ్మని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆర్థిక సహాయం చేశారు.

# బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం:సీపీఐ

కొందుర్గు, : ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించుదామని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు అన్నారు. ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం పేదలను కొట్టి, పెద్దలకు పెడుతోందని, పేదల ఆస్తులు తగ్గిపోయి, ధనవంతుల సంపద పెరిగిపోతోందని అన్నారు. మోదీ కో హటావో దేశ్‌కీ బచావో నినాదంతో ఇంటింటికీ సీపీఐ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు జంగయ్య, చెన్నయ్య, ఎం.శ్రీను, వెంకటేష్, జంగయ్య, షకీల్, మహ్మద్, ప్రమీల, జ్యోతి తదితరులున్నారు.

# మక్క రైతుకు మద్దతు

నిర్మల్, : నిర్మల్ జిల్లాలో రైతులు వరి తర్వాత ఎక్కువగా మక్క సాగు చేస్తుంటారు. ఈ యాసంగిలో 83వేల ఎకరాల్లో సాగు చేయగా, 2లక్షల 90వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే పంట దిగుబడులు ప్రారంభమైన మొదట్లో బహిరంగ మార్కెట్‌లో ఎక్కువ ధర ఉండడంతో చాలా మంది రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకున్నారు. ఇప్పటి వరకు దాదాపు లక్షా 50వేల మెట్రిక్ టన్నులకు పైగా పంటను రైతులు దళారులకు అమ్ముకున్నట్లు చెబుతున్నారు. మరో లక్షా 40వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాల్సి ఉంది. అయితే గతంలో ఇబ్బడిముబ్బడిగా దిగుబడులు రావడం.. రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు ఆసక్తి చూపకపోవడంతో ప్రభుత్వం గత్యంతరం లేని పరిస్థితుల్లో కొనుగోళ్లను నిలిపివేసింది. అయినా మళ్లీ రైతులు యథావిధిగా మక్క సాగు చేస్తూ వస్తున్నారు. ఈ సీజన్‌లో ఈ పంటకు మార్కెట్‌లో కొంత డిమాండ్ ఉండడంతో దళారులు సైతం మద్దతు ధరకు మించి రేటు పెట్టి కొనుగోలు చేశారు. మొదట్లో క్వింటాలుకు రూ.2100 నుంచి రూ.2300 వరకు ధరను చెల్లించారు.

# మద్యం అరికట్టే యాప్ ను వినియోగించుకోవాలి

**- ఆలేరు ఎక్సైజ్ సిఐ టి.దీపిక**



ఆలేరు టౌన్, నవంబర్ 02(తీన్మార్ న్యూస్): ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆదేశాల మేరకు అక్రమ మద్యాన్ని అరికట్టేందుకు రూపొందించిన యాప్ ను వినియోగించుకోవాలని ఆలేర్ ఎక్సైజ్ సీఐ టీ.దీపిక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాప్ ద్వారా మద్యం సీసా తెలంగాణ రాష్ట్రానికి చెందిన కాదా అన్న విషయం స్పష్టమవుతుందని తెలిపారు. బాటిల్ పై ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే అది ఏ ప్రాంతానికి చెందినదో తెలియడంతో పాటు అసలు నకిలీ కూడా నిర్ధారణ అవుతుందని తెలిపారు. అక్రమ గోదాములు, డంపులు, మద్యం అక్రమ నిలువలపై టోల్ ఫ్రీ నెంబర్ 1800-425-2523 కీ ఫిర్యాదు చేయాలని సూచించారు.

# పేరు ఘనం.. వసతి శూన్యం

## సమస్యల్లో ఇంటర్ మూల్యాంకన శిబిరం




కరీంనగర్: ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్నాయి. ఫిబ్రవరిలో ప్రయోగ పరీక్షలు. మార్చిలో వార్షిక పరీక్షలు. ఆ నెలాఖరులో మూల్యాంకనం. ఇది అధికారులకు సమస్యగా మారింది. కారణం కావాల్సిన భవనం లేకపోవడం. రాష్ట్రంలో రెండో మూల్యాంకన కేంద్రం కరీంనగర్. అత్యధిక సబ్జెక్టులు ఇక్కడే దిద్దుతారు. ఆ మేరకు వస తులు లేవిక్కడ. మూడు చోట్ల మూల్యాంకనం చేస్తారు. ఇంటర్ బోర్డు అధిక వ్యయం చేయాల్సిన దుస్థితి. వాస్తవానికి ఉన్నతాధికారులు స్పందించి చొరవ తీసుకుంటే భవన నిర్మాణం జరిగే అవకాశముంది. అంతకుముందు ప్రస్తుతం వినియోగిస్తున్న కార్యాలయం ఇంటర్ బోర్డు పేరిట మోటేషన్ కావాల్సి ఉంది. ఇందుకు లేఖలు ఒక శాఖ నుంచి మరొక శాఖకు తిరుగుతూనే ఉన్నాయి. స్టేప్‌కార్ కార్యాలయాన్ని ఇంటర్ విద్యకు కేటా యించారు. అయితే ఆ స్థలం, భవనం టీసీఐఐసీ (పరిశ్రమల శాఖ) ఆధీనంలో ఉంది. 2017 నుంచి అక్కడ డీవీఈవో కార్యాలయం కొనసాగుతోంది. ఇందుకు ఇంటర్ బోర్డు ఆస్తి పన్ను చెల్లించాలి. నగర పాలక సంస్థ నుంచి కార్యాలయానికి చెల్లించాలని నోటీసులు అందాయి. ఆ మొత్తం ఇంటర్ బోర్డు కమిషనర్ మంజూరు చేయాల్సి ఉంది. వినియోగిస్తున్న భవనం ఇంటర్ బోర్డు పేరిట మోటేషన్ చేస్తే సంబంధిత నిధులు లభిస్తాయని బోర్డు స్పష్టం చేసింది. ఇదే విషయాన్ని డీఐఈవో కార్యాలయం నగర పాలక సంస్థ కమిషనర్‌కు లేఖ రాసింది. ఆ తర్వాత 2020 నుంచి మోటేషన్ కోసం కలెక్టర్‌కు లేఖలు రాశారు. 2022లో టీసీఐసీసీ జోనల్ మేనేజర్‌కు కలెక్టర్ నుంచి సిఫారసు వెళ్లింది. ఇదే విషయాన్ని జిల్లా అధికారులు పరిశ్రమల శాఖ మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. నేటికి సమస్య పరిష్కారం కాలేదు. పరిశ్రమల శాఖ మోటేషన్‌కు అనుమతిస్తే భవనం ఇంటర్ బోర్డు ఆధీనంలోకి వస్తుంది. అప్పుడు కావాల్సిన నిధుల మంజూరు చేయడంలో నగర పాలక సంస్థకు బకాయిపడ్డ రూ.5 లక్షలు చెల్లించేందుకు అవకాశం ఉంటుంది. మూల్యాంక శిబిరానికి అనువుగా ఇక్కడ భవన నిర్మాణానికి మార్గం సుగమమవుతుంది. ఇందుకు ఇంటర్ బోర్డు కూడా సానుకూలంగా ఉంది. జిల్లా కలెక్టర్‌తోపాటు పరిశ్రమల శాఖ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తే సమస్య పరిష్కారమవుతుందని ప్రధానాచార్యులు, అధ్యాపకులు అభిప్రాయపడుతున్నారు. పాత జిల్లా కేంద్రాల్లో మూల్యాంకనం జరుగుతుంది. రాష్ట్రంలో వరంగల్ మొదటి స్థానంలో ఉండగా, కరీంనగర్ శిబిరం రెండో స్థానం ఉంది. ఇక్కడే 5 లక్షలకు పైగా సమాధాన పత్రాల మూల్యాంకనం చేస్తారు. అన్ని సబ్జెక్టులు కలుపుకొని సుమారు 2 వేల మంది అధ్యాపకులు పలు విడతల్లో 30 రోజులపాటు శ్రమిస్తారు. ప్రభుత్వ కళాశాలల్లో సరిపడా వసతులు లేవు. వాస్తవానికి ఒకే చోట శిబిరం ఏర్పాటు చేయాలి. కానీ ఇక్కడ మూడు ఉన్నాయి. జిల్లా కేంద్రంలోని ముకరంపురలో ఇంటర్ విద్యా కార్యాలయం. దాని పక్కనే ప్రభుత్వ ఆర్ట్స్ జూనియర్ కళాశాల. కార్యాలయంలో కొన్ని సబ్జెక్టుల అధ్యాపకులు పేపర్లు దిద్దేవారు. అక్కడే స్ట్రాంగ్ రూంతోపాటు పర్యవేక్షణ జరిగేది. ఆర్ట్స్ కళాశాలలో 30 గదుల్లో గరిష్ఠ అంశాల మూల్యాంకనం కొనసాగేది. ఏటా మూడు విడతల్లో ఆయా సబ్జెక్టుల సమాధాన పత్రాలను అధ్యాపకులు దిద్దేవారు. అయితే ఇప్పుడవి లేకపోవడం సమస్యగా మారింది. స్మార్ట్‌సిటీలో భాగం గా ఆర్ట్స్ కళాశాలను కూల్చివేశారు. ఇప్పుడక్కడ పార్కు నిర్మిస్తున్నారు. అప్పటి కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ ఆర్ట్స్ కళాశాలకు ఇంటర్ విద్యా కార్యాలయం (ఆర్ఐవో) కేటాయించారు.

# ఆక్రమణల్లో నడక దారులు-జనం ఇబ్బందులు



మిర్యాలగూడ,:ఉపాధి, తదితర అవసరాల కోసం పట్టణాలకు వలస వచ్చే వారి సంఖ్య పెరిగి పోతోంది. వలస వచ్చే వారు పొట్టకూటి కోసమని పట్టణాల్లో తోపుడు బండ్లపై చిరు వ్యాపారాలు చేస్తున్నారు. ఈ క్రమంలో నడకదారులు, రహదారులే వారి అవసరాలకు వేదికలుగా మారుతున్నాయి. ఫలితంగా పట్టణాల్లో రహదారుల వెంట నడిచేందుకు సరిపడా నడకదారులు లేక జనం ఇబ్బందులు పడుతున్నారు. గడిచిన పదేళ్లుగా గ్రామాలను వదిలి వలస వెళుతున్న వారితో పట్టణాల్లో జనసాంద్రత పెరుగుతోంది. ఉపాధి, పిల్లల చదువులు, గ్రామాల్లో పంటల పెట్టుబడి వ్యయం పెరిగి లాభాలు తగ్గిపోవటంతో ప్రైవేటుగా పనిచేసేందుకు పట్టణాలకు వలసలు పెరిగిపోతున్నాయి. ఇక్కడ అద్దె ఇళ్లలో నివాసం ఉండటంతో పాటు, నిరుపేద కుటుంబాల వారు ఖాళీ స్థలాల్లో గుడిసెలు వేసుకుని సైతం జీవనం సాగిస్తున్నారు. పట్టణాల్లో చిరువ్యాపారులు, తోపుడుబండ్ల వారు ఉదయం, సాయంత్రం వ్యాపారాలు చేసుకునే వారు, సీజనల్ వ్యాపారులు ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. పట్టణాల్లో అడ్డాలు తమవే అంటూ బల్లాలు, ఇతర సామగ్రి ఏర్పాటు చేసుకుని యథేచ్ఛగా వ్యాపారాలు సాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం 2009లో రూపొందించిన 'వీధి వ్యాపారుల హక్కుల పరిరక్షణ చట్టం'తో వీధి వ్యాపారులను పురపాలికల్లో గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి రుణాలు సైతం అందించారు. ఈ వ్యాపారులు ఎక్కడ వ్యాపారాలు చేసుకోవాలనే విషయమై 'విక్రయ జోన్'లను ఏర్పాటు చేశారు. గ్రీన్ జోన్, ఎల్లో జోన్, రెడ్‌జోన్‌ల పేరుతో వీధి వ్యాపారులు నిర్దుష్ట ప్రాంతాల్లోనే వ్యాపారాలు చేసుకునేలా నిబంధనలు విధించారు. కానీ ఈ నిబంధనలు ఆచరణలో ఏ మాత్రం అమలు కాకపోవటంతో రెడ్‌జోన్, ఎల్లో జోన్‌లలో సైతం రహదారుల వెంట నడకదారులపై నిత్యం వ్యాపారాలు సాగిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని పాత పురపాలికల్లో జనాభా 50 వేల నుంచి లక్షకు పైగా చేరుకోగా వ్యాపార వాణిజ్య పరంగా అభివృద్ధి చెందాయి. ఈ పురపాలికలకు నిత్యం డివిజన్‌లోని ఆయా ప్రాంతాల నుంచి వ్యాపార, వాణిజ్య, కుటుంబ అవసరాలకు వేలాది మంది వచ్చి వెళుతున్నారు. దీంతో ఇక్కడ సాధారణ వ్యాపారులకు దీటుగా వీధి వ్యాపారుల విక్రయాలు నిత్యం సాగుతుంటాయి. దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు చోటా మోటా నాయకులు ప్రధాన రహదారుల వెంట అడ్డాలను ఆక్రమించి నెలవారీగా చిరు వ్యాపారులకు అద్దెకు ఇస్తున్నారు. ప్రతినెలా రూ.5 వేల నుంచి రూ.10వేల వరకు విస్తీర్ణాన్ని బట్టి అద్దె దండుకుని దందా సాగిస్తున్నారు. నడకదారుల ఆక్రమణలు తొలగించేందుకు పోలీసులు, పురపాలిక అధికారులు ప్రయత్నించినా రాజకీయ నాయకుల అడ్డంకులతో ఏళ్ల తరబడి దందా సాగుతోంది. ప్రత్యేకంగా ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు ఉన్న ప్రాంతాల్లో కూడా కనీసం రహదారులపై ఆక్రమణలు తొలగించలేని పరిస్థితి నెలకొన్న తీరుతో నిత్యం వేలాది మంది సాధారణ పౌరులు పట్టణాల్లోని వీధుల్లో నడిచి వెళ్లేందుకు సైతం ఇబ్బందుల పాలవుతున్నారు.

# మొక్కుబడిగా స్థాయీ సంఘాల సమావేశాలు



కరీంనగర్ :జిల్లాలోని వివిధ శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి చర్చించి అవసరమైన సూచనలు, తీర్మానాలు చేసి జిల్లా పరిషత్‌కు పంపించేందుకు నిర్వహించే స్థాయీ సంఘ సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్నాయి. సభ్యుల గైర్హాజరుతో వాయిదా పడుతున్నాయి. మూడు నెలలకొకసారి జరిగేవి కూడా వాయిదా పడడం, పూర్తి స్థాయిలో జరగకపోవడం విమర్శలకు దారితీస్తోంది. గత సమావేశంలో ఏడింటిలో ఐదు మాత్రమే మొక్కుబడిగా నిర్వహించారు. వ్యవసాయం, సంక్షేమ విభాగాలవి వాయిదా పడ్డాయి. నేడు (సోమవారం) జరిగే సమావేశాలు పూర్తి స్థాయిలో జరుగుతాయా? లేదా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకటో స్థాయీ సంఘం పరిధిలో ఆర్థిక ప్రణాళిక విభాగాలుంటాయి. జిల్లా పరిషత్ నిధులు చేపట్టి పనుల ప్రణాళికపై చర్చిస్తారు. రెండో దాంట్లో గ్రామీణాభివృద్ధి, అనుబంధ విభాగాలపై సమీక్షిస్తారు. మూడో దాంట్లో వ్యవసాయం, అనుబంధ విభాగాలపై చర్చిస్తారు. నాలుగులో విద్య, వైద్యం ఉంటాయి. ఐదులో స్త్రీ, శిశు సంక్షేమ విభాగాల శాఖలు, ఆరు, ఏడులో చేపట్టిన పనులను వివరిస్తారు. ఈ సమావేశాలలో ఆయా శాఖలపై చర్చించి సూచనలు అవసరమైన తీర్మానాలు చేశారు. ఈ సమావేశాలు అన్నింటికి ఆయా శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరవుతారు. వ్యవసాయ స్థాయీ సంఘానికి వైస్ ఛైర్మన్ అధ్యక్షులుగా వ్యవహరించడం ఆనవాయితీ. సంక్షేమ విభాగాల కమిటీకి షెడ్యూల్ కులాల జడ్పీ సభ్యురాలిని ఎన్నుకుంటారు. మహిళా సంక్షేమానికి మగువలు అధ్యక్షులుగా ఉంటారు. మిగిలిన నాలుగు కమిటీలకు జడ్పీ ఛైర్‌పర్సన్ అధ్యక్షత వహిస్తారు. కమిటీల్లో జడ్పీటీసీ సభ్యులు కో-ఆప్షన్ సభ్యులు శాసన సభ్యులుగా ఉంటారు. జిల్లా పరిషత్‌ల విభజన తర్వాత జిల్లాలు చిన్నవి కావడంతో ప్రతి కమిటీకి ఇద్దరు జడ్పీటీసీ సభ్యులు, ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ మొత్తం మీద ముగ్గురు నుంచి నలుగురు సభ్యులుగా ఉంటారు. వీరి సమక్షంలో సమావేశాలు జరుగుతాయి. సభ్యులు, అధ్యక్షత వహించాల్సిన ఛైర్మన్లు గైర్హాజరు కావడంతో చాలా సమావేశాలకు వాయిదా పడుతున్నాయి. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు కూడా హాజరు కావడంలేదు. కమలాకర్, జీవన్‌రెడ్డి, రసమయి బాలకిషన్, రవిశంకర్ ఒకసారి హాజరయ్యారు. కొందరు జిల్లా స్థాయి అధికారులు హాజరుకాక కింది స్థాయి వారిని పంపడంతో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వారికి వ్యతిరేకంగా తీర్మానాలు చేస్తున్నారు.

# ఆన్‌లైన్లో జనన.. మరణాలు



నాంపల్లి,:గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారి వివరాలను అంగన్‌వాడీ టీచర్ రికార్డులలో నమోదు చేసేవారు. కుటుంబీకులు పంచాయతీ కార్యదర్శికి లిఖితపూర్వక లేఖ అందించి జనన, మరణ ధ్రువీకరణ పత్రం పొందేవారు. తాజాగా మారిన విధానం ప్రకారం సదరు అర్జీని మీ-సేవ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. ఆ వివరాలు నిర్ధారించిన తర్వాత పంచాయతీ కార్యదర్శి రికార్డుల్లో నమోదు చేసి ధ్రువీకరణ పత్రం జారీ చేస్తారు. దీనిని మీ-సేవ కేంద్రం నుంచి పొందాలి. గతంలో పురపాలికల్లో అమలు చేసిన ఈ పద్ధతిని ప్రస్తుతం గ్రామాలకు విస్తరించారు. జనన, మరణ వివరాలను కార్యదర్శి రికార్డుల్లో నమోదు చేసి ఏడాది పాటు పంచాయతీలోనే ఉంచుతారు. తర్వాత వాటిని తహసీల్దార్‌కు శాశ్వత ప్రాతిపాదికన అప్పగిస్తారు. అనంతరం దస్త్రాల్లో ఉన్న వారి వివరాలతో ధ్రువపత్రాలు జారీ చేస్తారు. ఏళ్ల క్రితం మరణించిన వ్యక్తుల వివరాల సేకరణ కష్టమవడంతోపాటు న్యాయపరమైన ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రస్తుత ఈ విధానంతో ఈ సమస్యలకు పరిష్కారం దొరకనుంది. జనన, మరణాల పత్రాలు రాని పక్షంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు సహా ఇతర చిక్కులకు దారితీసిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. ప్రస్తుతం కుటుంబ సభ్యులు మీ-సేవలో రూ.45 రుసుం చెల్లించి రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా పత్రాలు తీసుకునే వీలుంది. మరణించిన వ్యక్తి పేరుతో ఒక్కసారి ధ్రువపత్రం జారీ అయితే ఎవరి ప్రమేయం లేకుండానే ఆసరా పింఛన్, రేషన్ బియ్యం, ఓటరు గుర్తింపు కార్డు రద్దవుతుంది. ఈ-పంచాయతీలు ఏర్పాటు చేసి కంప్యూటర్లు సరఫరా చేసినా.. వాటి నిర్వహణలో కార్యదర్శులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వలేదు. కొన్ని గ్రామ పంచాయతీల్లో కంప్యూటర్లు లేకపోగా, మరికొన్నింటిలో అంతర్జాల సౌకర్యం లేదు. ఇళ్ల నిర్మాణ అనుమతుల కోసం పల్లె వాసులు ఆన్‌లైన్ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. తాజాగా జనన, మరణ ధ్రువీకరణ వినతులు ఇలానే వస్తున్నాయి. ఇప్పటికైనా కార్యదర్శులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇస్తే పారదర్శకతకు ప్రాధాన్యం ఇచ్చినట్లు అవుతుంది.

# అంచనాలకు మించి వరి సాగు



కరీంనగర్ మంకమ్మతోట: ఈ యాసంగిలో సైతం జిల్లా రైతులు వరి సాగు వైపే అధికంగా మొగ్గు చూపారు. గతేడాది ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిం చింది. సందిగ్ధంలో కొందరు ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లారు. ఈసారి అలాంటి ప్రకట న ఏమి చేయకపోవడంతో అంచనాలకు మించి వరి సాగు చేస్తున్నారు. గత యాసంగి సీజన్‌లో జిల్లాలో 2,46,893 ఎకరాల్లో వరి సాగు విస్తీర్ణం నమోదైంది. ఈ యాసంగిలో 2,44,000 వరకు వరి విస్తీర్ణం ఉండవచ్చని జిల్లా వ్యవసాయ అధికారులు అంచనాలు తయారు చేశారు. కానీ అంతకు మించి 2,54,015 ఎకరాల్లో ఇప్పటికే వరి సాగు చేశారు. మరికొన్ని చోట్ల ఇప్పటికీ సాగుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. మొత్తంగా అధికారుల అంచనాలకు మించి ఇప్పటికే 7 వేల ఎకరాల వరకు పెరగగా, మరో పక్షం రోజుల్లో వేసే నాట్లతో కలిపి గతేడాదితో పోల్చితే పది వేల ఎకరాలు అధికంగా సాగయ్యే అవకాశముందని జిల్లా వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది అధిక వర్షాలు పడడంతో జిల్లాలో భూగర్భ జలాలపై బెంగ లేదు. అంతేగాకుండా కాళేశ్వరం పంపులు తిరిగి పనిచేయడంతో కాలువల కింద పంటలు వేసుకునే వారందరిలో నీటి విడుదలపై భరోసా వచ్చింది. సాగుకు సరిపడా విద్యుత్తు సరఫరా విషయంలో కూడా పెద్దగా ఇబ్బందులుండవనే హామీతో రైతుల్లో సాగుపై మరింత భరోసా కల్గింది. గత రబీ సీజన్‌లో వచ్చిన వరి ధాన్యాన్ని మొత్తంగా ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయడంతో రైతుల్లో కొనుగోళ్లపై ఉన్న అపోహలు తొలిగిపోయినట్లు అయింది. అంతేగాకుండా ప్రపంచ మార్కెట్‌లో వరికి డిమాండ్ ఉండడంతో రబీ ధాన్యాన్ని ప్రైవేట్‌గా మిల్లర్లు సైతం పోటీపడి కొనుగోలు చేశారు. ఈ పరిణామాలు రైతుల్లో యాసంగి ధాన్యం కొనుగోళ్లపై నమ్మకాన్ని పెంచినట్లు అయింది. సంబంధిత వ్యవసాయ అధికారులు క్రాప్ బుకింగ్ ప్రక్రియ ద్వారా పంటల సాగు వివరాలను పకడ్బందీగా నమోదు చేస్తున్నారు. రైతుల వారీగా నీటి వసతి, అందుబాటులో ఉన్న వనరులు, మార్కెటింగ్ సదుపాయం తదితర వివరాలనూ నమోదు చేస్తున్నారు.

# పచ్చి మిర్చి.. ఆదాయం జాస్తి



సిద్దిపేట:వరి పంటకు ప్రత్యామ్నాయంగా సన్నమిర్చి పంటను సాగు చేస్తూ చిన్నకోడూరు, నారాయణరావుపేట మండల రైతులు ఆదర్శంగా నిలుస్తున్నారు. కూరగాయ పంటల వైపు అన్నదాతలు ఆసక్తి కనబరచాలని వ్యవసాయ, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో రైతు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరిచారు. రెండు మండలాలకు చెందిన పలువురు కర్షకులు సన్న మిర్చి సాగు చేస్తూ అధిక ఆదాయం పొందుతున్నారు. వరికి పెట్టుబడి ఖర్చులు పెరిగాయి. తెగుళ్ల బారిన పడుతున్నాయి. ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా చిన్నకోడూరు, నారాయణరావుపేట మండలాల్లో గత కొద్ది సంవత్సరాలుగా మిర్చి వేస్తున్నారు. తక్కువ పెట్టుబడి, కొద్దిపాటి నీటితో అధిక విస్తీర్ణంలో పంట సాగు చేసుకునే అవకాశం ఉండటంతో గంగాపూర్, మాచాపూర్, విఠలాపూర్, చంద్లాపూర్, రామంచ, గుర్రాలగొంది, జక్కాపూర్, మల్యాలలో అధికంగా ఆసక్తి కనబరుస్తున్నారు. దీనికి తుంపర సేద్య పరికరాలు అవసరం కావడంతో ప్రభుత్వం రాయితీపై అందజేస్తోంది. ప్రస్తుతం రెండు మండలాల్లో 750 ఎకరాల్లో సన్న మిర్చి వేస్తున్నారు. సన్న మిర్చి విక్రయించేందుకు గంగాపూర్, మాచాపూర్ గ్రామాల్లో ప్రభుత్వం ప్రత్యేక మార్కెట్ సౌకర్యం ఏర్పాటు చేసింది. ఇక్కడి నుంచి రాష్ట్రంలోని పలు ప్రాంతాలతో పాటు మహారాష్ట్రలోని నాందేడ్‌లో విక్రయిస్తుంటారు. ప్రస్తుతం గంగాపూర్ మార్కెట్‌కు 33 టన్నులు తీసుకొచ్చారు. ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని సిద్దిపేట ఉద్యాన శాఖాధికారి భాస్కర్‌రెడ్డి చెప్పారు. కొన్ని మండలాల్లోనే మిరపకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇంకా పెరగాల్సి ఉంది. మార్కెట్ సౌకర్యం ఉండటంతో ధర పలుకుతోంది. దృష్టి పెడితే ఎకరాకు రూ.1.80 లక్షల ఆదాయం పొదవచ్చని ఆయన పేర్కొన్నారు. పది సంవత్సరాలుగా మిర్చి పంట సాగు చేస్తున్నా. ఈ ఏడాది రెండు ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసిన. ఎకరాకు రూ.45 వేల వరకు ఖర్చు వచ్చింది. ఇప్పటి వరకు రెండు సార్లు మిరపకాయలను తెంపిన. గంగాపూర్ మార్కెట్‌లో అమ్మితే రూ.1.20 లక్షలు వచ్చాయి. ఖర్చులు పోనూ రూ.60 వేల వరకు ఆదాయం వచ్చింది. మరో ఎకరంలో రావాల్సి ఉంది. వరితో పోల్చితే దీనితోనే ఎక్కువ ఆదాయం. గ్రామంలో తోటి రైతులు మిర్చి పంట సాగు చేయడం చూసి గత 5 సంవత్సరాలుగా వేస్తున్న. ప్రస్తుతం ఎకరా విస్తీర్ణంలో సాగైంది. రెండు దఫాలుగా కాయలు తెంపి అమ్మిన. రూ.50 వేలు చేతికందింది.

# పలు పట్టణాల్లోనూ యధేచ్ఛగా నీటి చౌర్యం



కొత్తగూడెం :ఉభయ జిల్లాల్లోని నగర, పురపాలకాల్లో వేసవిలో నీటి ఎద్దడి నిత్య సమస్యగా మారుతుంది. కొన్ని కాలనీలతో పాటు శివారు ప్రాంతాల్లో ఇళ్లకు అరకొరగా మంచినీరు సరఫరా అవుతుంది. కుళాయిలపై ఆధారపడే పేదలు తరచూ తమ ఆవేదనను అధికారులకు విన్నవిస్తున్నా పరిష్కారం దొరకడం లేదు. కొందరు పై ప్రాంతాల వారు కుళాయిలకు విద్యుత్తు మోటార్లు బిగిస్తూ నీళ్లు తోడేస్తున్నారు. కొత్తగూడెం, పాల్వంచ వంటి పట్టణాలకు చెంతనే కిన్నెరసాని తాగునీటి పథకం, ఆపై 'మిషన్‌భగీరథ' జలాలు సరఫరా అవుతున్నా దాహార్తి తీరని పరిస్థితులు న్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఉభయ జిల్లాల్లోని పలు పట్టణాల్లోనూ నీటి చౌర్యం యథేచ్ఛగా జరుగుతోంది. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులు దీనికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 69,520 కుళాయిలు ఉన్నాయి.సగటున ప్రతి వందలో 15కుళాయిలకు నేరుగా విద్యుత్తు మోటార్లు బిగిస్తున్నారని అనధికారిక అంచనా. దీని ప్రకారం నీటిని తోడేస్తున్న కనెక్షన్లు సుమారు 10వేల వరకు ఉంటాయని తెలుస్తోంది. నీటి సరఫరా సమయంలో జలాలను లాగేస్తుండటంతో చివరి ప్రాంతాల వారికి సన్నటి ధారలే దిక్కుగా మారుతున్నాయి. ఎక్కువగా మురికివాడలు, దిగువ మధ్యతరగతి వారు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో సమస్య ఉంది.కొందరు తమ ఇళ్లలో బోర్లు ఉన్నా..ఉచితమే కదాని కుళాయి నీళ్లను తోడేస్తున్నారు. భారీ వాటర్ ట్యాంకులు నింపుకొంటున్నారు. నీటి చౌర్యంపై అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. సరఫరా సమయంలో వార్డుల్లో తనిఖీల నిర్వహణను పూర్తిగా మరిచారు. అక్రమ కుళాయిలనూ తొలగించే పరిస్థితి లేదు. ఫలితంగా పురపాలకంపైనా ప్రభావం పడుతోంది. కొందరు వ్యక్తులు స్థానిక పురపాలకాల సిబ్బంది సహకారంతోనే అక్రమంగా కనెక్షన్లు ఏర్పాటు చేసుకుని.. ఆపై మోటార్లు సైతం బిగించుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ఇకనైనా ఈ సమస్యపై దృష్టిపెట్టి కఠిన చర్యలు తీసుకుంటేనే తాగునీటి వెతలు తప్పుతాయి.

# నిర్లక్ష్యం.. అభివృద్ధికి ఆటంకం



మెదక్: నిధుల లేమి.. కొరవడిన పర్యవేక్షణ.. సిద్ధం చేయని ప్రతిపాదనలు.. ఇవన్నీ అభివృద్ధిపై ప్రభావం చూపుతోంది. ఏళ్ల కిందట మంజూరైన నిధులతో చేపట్టిన పనుల పూర్తిపై దృష్టిసారించడం లేదు. కీలకమైన వలయ రహదారి విషయంలో అమాత్య ఇచ్చిన హామీ నెరవేరలేదు. నిజాం కాలంలో సుభాగా కొనసాగిన మెదక్ పట్టణం.. పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా జిల్లా కేంద్రంగా ఆవిర్భవించింది. ప్రస్తుతం 21 మండలాలతో కొనసాగుతోంది. ప్రధాన రహదారి విస్తరణ చేపట్టడంతో కాస్త అభివృద్ధి కనిపిస్తోంది. అంతర్గత దారుల నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. జలజాలం పనులను సాకుగా చూపారు. ఎట్టకేలకు పనులు పూర్తయినా ఇంకా సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తికాలేదు. 2014 డిసెంబరులో స్థానిక పీఎన్ఆర్ ఇండోర్ మైదానంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న సీఎం కేసీఆర్ ట్రాఫిక్ పెరుగుతున్న నేపథ్యంలో మెదక్‌కు బాహ్యవలయ రహదారిని ప్రకటించారు. ఎనిమిదేళ్లయినా ఒక్క అడుగు ముందుకు పడలేదు. మెదక్ మండలం మంబోజిపల్లి వరకు 765 (డి) జాతీయ రహదారి నిర్మాణం పూర్తయింది. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల నుంచి వచ్చే భారీ వాహనాలు మెదక్ మీదుగా మహారాష్ట్ర, హైదరాబాద్‌కు వెళ్తుండటంతో రద్దీ ఉంటోంది. వేడుకలు నిర్వహణ, ఆందోళనలు చేపట్టినా వాహనాలు నిలిచిపోతున్నాయి. బాహ్యవలయ రహదారికి సర్వే చేసి హద్దులు గుర్తించి వదిలేశారు. స్థానిక పిట్లం, గోసంద్రం చెరువులను కలిపి మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దేందుకు రూ.9 కోట్లు విడుదలయ్యాయి. 2014లో పనులు మొదలవగా కట్ట విస్తరణతో పాటు పటిష్టం, ఫుట్‌పాత్ వంటి పనులు చేపట్టారు. మురుగు కలవకుండా పిట్లం చెరువులో పైపులు బిగించారు. పచ్చదనం ఏర్పాటు, విద్యుత్తు దీపాలు, టైల్స్ వేయాల్సి ఉంది. ఆయా వనరుల కట్ట కయ్యలు పడి మట్టి కొట్టుకుపోతోంది. రెండింటిని అనుసంధానం చేసి హవేలిఘనపూర్ మండలం ముత్తాయికోట మార్గంలోని సంజీవయ్య కాలనీ వద్ద చౌరస్తా అభివృద్ధి చేస్తామన్న ప్రకటన కార్యరూపం దాల్చలేదు. 70 వేలకు పైగా జనాభా ఉండగా ఒక్క ఉద్యానం లేదు.

# ఐటీడీఏ పరిధిలోని వెలుగు శాఖలో ఇష్టారాజ్యం

పార్వతీపురం:ఐటీడీఏ పరిధిలో ఉన్న వెలుగు శాఖలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో వారు ఆడింది ఆట.. పాడింది పాటగా మారిందనే వాదనలు లేకపోలేదు. ప్రధానంగా ఆ శాఖలో నిబంధనలకు విరుద్ధంగా నిధుల వినియోగం జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారుల అనుమతితో నిబంధనల ప్రకారమే సొమ్ము ఖర్చు చేస్తున్నామని సిబ్బంది చెబుతున్నా.. ఆ పరిస్థితి వెలుగు శాఖలో లేనట్లు తెలుస్తోంది. ప్రధానగా ధాన్యం కమీషన్ విషయానికొస్తే.. సెర్ప్ నుంచి వచ్చిన సొమ్మును గిరిజన సమాఖ్య బ్యాంకు ఖాతాలో జమ చేయాల్సి ఉంది. ఒకవేళ అలా కాకుంటే జమ చేయించాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉంది. కానీ ఆ పరిస్థితి లేకపోవడంతో వెలుగుశాఖ ఖాతా ల్లో ఆ సొమ్మును జమ చేసుకుంటూ దానిపై వడ్డీతో పాటు అసలు కూడా ఆ శాఖ కార్యాలయం అవసరాల కోసం వినియోగించుకోవడం సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. మొత్తంగా ధాన్యం కొనుగోలు కమీషన్ సొమ్ము సుమారు రూ.40 లక్షలు వెలుగుశాఖ తమ కార్యాలయ అవసరాల కోసం వినియోగించుకున్నట్లు తెలిసింది. సెర్ప్ నిబంధన ప్రకారం రూ.25 వేల ఖర్చు దాటితే వారి శాఖ ఉన్నతాధికారులు అనుమతులును పొందాల్సి ఉంది. కానీ కార్యాలయ మరమ్మతుల కోసం రూ.1,50,000 ఖర్చు



చేసినట్లు సమాచారం. గతంలో పాచిపెంట మండలంతో పాటు గుమ్మలక్ష్మీపురం మండలంలో రెండు రూరల్ రిటైల్ చైన్ దుకాణాలు ఉండేవి. 2022 వరకు లాభాల బాటలో ఉండే దుకాణాలు నేడు మూతప డడానికి కారణాలు ఏమిటి? పెట్టుబడి ఎక్కడికి వెళ్లిందనేది తేల్చాల్సిన అవసరం ఉంది. గతంలో వన్‌స్టాప్ సర్వీసెస్‌లో 34 ల్యాబ్ టాప్‌లు మాయమైనట్టు సమాచారం. ఇవి ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితి ఉందని ఆ కార్యాలయ సిబ్బంది గుసగుసలాడుకుంటున్నారు. చింతపండు ప్యాకేజీ మిషన్లతో పాటు ఇతర మిషన్లను అధిక రేట్లు చెల్లించి కొనుగోలు చేసినట్లు ఆరోపణలున్నాయి. అవి ఇప్పుడు నిరుపయోగంగా ఉన్నాయి. వందన్ వికాస్ కేంద్రాల విషయంలో గతంలో అవకతవకలు జరిగాయి. ముందస్తు చెల్లింపులపై ఆరోపణలు రావడంతో అప్పటికప్పుడు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. ఏదేమైనా వెలుగుశాఖలో ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తూ చాపకింద నీరులా ఇటువంటివి ఎన్నో కార్యక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఐటీడీఏ పీవో, ఆయా శాఖల సెక్టోరియల్ అధికారులు స్పందించి తగు చర్యలు తీసు కోవాలని జిల్లావాసులు కోరుతున్నారు. యంత్రాల కొనుగోలులో కూడా నిర్లక్ష్యం బయటపడింది. ఎనిమిది నెలల కిందట పసుపు ప్యాకింగ్ మిషన్లు రెండు, చిరుధాన్యాలకు సంబంధించి మరో రెండు యంత్రాలను కొనుగోలు చేశారు. వీటి విలువ రూ.30 లక్షలుకాగా.. సంబంధించి యంత్రాల సరఫరాదారుడికి చెల్లించారు. యంత్రాల వినియోగానికి త్రీఫేస్ విద్యుత్ సరఫరా అవసరం. షెడ్లు సైతం నిర్మించాలి. కానీ అవేవీ చేయకుండా హడావుడిగా యంత్రాలను కొనుగోలు చేశారు. ఇప్పుడు విద్యుత్ సరఫరా లేకపోవడం, షెడ్లు లేకపోవడంతో కార్యాలయం లో నిరుపయోగంగా పడి ఉన్నాయి. అటు యంత్రాలకు ముందస్తు చెల్లింపులపై కూడా ఆరోపణ లు వస్తున్నాయి. యంత్రాలను అమర్చి ట్రయల్ రన్ వేసిన తరువాతే చెల్లింపులు చేయాలి. కానీ ముందస్తు చెల్లింపులు చేయడం అనుమానాలకు తావిస్తోంది. దీనిపై దర్యాప్తు చేస్తే నిజాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## తాత్కాలిక రోడ్డు పనులపై విమర్శలు




బొబ్బిలి: బొబ్బిలి పరిధి గొల్లపల్లి దాడితల్లి సిరిమానో త్సవం వచ్చే నెల 1 నుంచి మూడు రోజుల పాటు నిర్వహిం చనున్నారు. అయితే సిరిమాను ఊరేగింపు కోసం తిరిగే పట్టణ రహదారులన్నీ చాలా అధ్వానంగా తయారయ్యాయి. ప్రతీసారీ మరమ్మతులతో సరిపెట్టడంతో మూణ్నాళ్ల ముచ్చ టగా తయారవుతున్నాయి. ఇలా మరమ్మతు చేసిన కొద్ది రోజులకే పెద్దపెద్ద గోతులతో దర్శనమిస్తున్నాయి. అమ్మవారి గుడి నుంచి పూల్‌బాగ్ రోడ్డు, కళాశాల రోడ్డు చాలా ప్రమాదకరంగా తయారయా యి. సిరిమాను ఊరేగింపునకు అనువుగా పనులు చేపట్టేలా మున్సిపాలిటీ నిధుల నుంచి సమారు రూ.10 లక్షలు మేర కేటా యించారు.

# తుని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు

తుని, : తుని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై 14400 సీఎంవో కాల్ సెంటర్ స్పందనలో ఫిర్యాదుపై ఏసీబీ అధికారులు స్పందించి దాడులు చేశారు. అధికారులు కార్యాలయాన్ని వారి అధీనంలోకి తీసుకున్నారు. అనంతరం కార్యాల యంలోని అన్నిప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దీంతో అక్కడేఉన్న దేవుడి గూటిలో, గది మూలల్లో అక్రమ సొమ్మును గుర్తించారు. కార్యాలయం లోపల ప్రైవేటువ్యక్తులు, దస్తావేజు లేఖర్లు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. రిజిస్ట్రేషన్‌కు అవసరానికి మించి సొ మ్ములు తీసుకొచ్చిన వారిని గుర్తించి విచారించారు. సీఎంవో కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లుగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాల యంలో అక్రమాలు, అవకతవకలు జరి గినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. సీఎంవో సెంటర్‌కు స్పందనలో వచ్చిన ఫిర్యాదు మేరకు తుని సబ్‌రిజిస్ట్రార్ కార్యాల యంపై దాడులు చేశామని ఏసీబీ ఏఎస్పీ సీహెచ్ సౌజన్య తెలిపారు. కార్యాలయానికి వ చ్చిన వెంటనే నలుమూల పరిశీలించగా దేవుడు గూటిలో, గది మూలల్లో అక్రమంగా ఉన్న రూ.41050 సొమ్ము స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇక్కడ ప్రైవేటు వ్యక్తుల, దస్తావేజులేఖరాజ్యవేలుతున్నారని గుర్తించారన్నారు. రిజిస్ట్రేషన్‌కోసం వచ్చినవారు అవసరానికి మిం చి సొమ్ము తీసుకొచ్చారని, దానిపై పూర్తిగా విచారించాల్సి ఉందన్నారు. అవకతవకలు జరిగి నట్టు గుర్తించామని, దాడుల్లో ఏసీబీ సీఐలు వి.పుల్లారావు, వాసుకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఏడాది జనవరిలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో విజిలెన్స్



దాడులు జరిగాయి. అప్పుడు తుని వస్తున్నారని సమాచారం తెలుసుకున్న సబ్‌రిజిస్ట్రార్ సిబ్బంది విధుల సమయం ముగియకుండానే పరుగులు తీశారు. అప్పుడు విజిలెన్స్ అధికారులనుంచి తప్పించుకున్నా ఇప్పుడు 14400 స్పందన ఫిర్యాదుతో ఏసీబీ వలలో చిక్కుకున్నారు. అక్రమంగా కార్యాల యంలో ఉన్న సొమ్ముతో అడ్డంగా బుక్కయ్యారు. ‘బ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా జీఎస్టీ రోడ్డు దస్తా వేజు లేఖరులతో, ఆఫీసులవద్ద జనంతో కళకళలాడింది. ఏసీబీ అధికారుల దాడులు చేస్తు న్నారని తెలిసిన క్షణంలోనే షాపులను మూసివేసి పరుగులు తీశారు. అప్పటికే రిజిస్ట్రేషన్ కోసం డాక్యుమెంట్లు పెట్టిన దస్తావేజులేఖర్లు కార్యాలయంలోనే ఉ ఒడడంతో వారిని బయటకు వెళ్లకుండా చేసి రిజిస్ట్రేషన్‌లను ఏసీబీ అధికారులు దగ్గరుండి చేయించారు. కక్షిదారుల వద్ద అవసరానికి మించి సొమ్ములు న్నాయని గుర్తించారుపరిశీలిస్తున్నారు. ఏసీబీ దాడులు సమాచారం తెలిసి రెవెన్యూ కార్యాలయ అధికారులు ఉలిక్కిపడ్డారు.

# అధిక దిగుబడులిచ్చే వంగడాలపై దృష్టి

గరుగుబిల్లి, : అధిక దిగుబడులను అందించే నూతన వంగడాలను రైతులకు అందించే ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిశోధన సంచాలకులు ఎల్.ప్రశాంతి తెలిపారు. పరిశోధనలతో వచ్చే సత్ఫలితాలు రైతుల ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయన్నారు.ఉల్లిభద్ర డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన కళాశాల ప్రాంగణంలో ఉన్నత పర్వతశ్రేణి, గిరిజన మండల పరిశోధన, విస్తరణ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చింతపల్లి, సీతంపేట, రస్తాకుంటుబాయి పరిశోధన కేంద్రాల్లో అధిక దిగుబడులు ఇచ్చే నూతన వంగడాలు, తెగుళ్ల నివారణ, సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై పరిశోధనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూపరీక్షలు నిర్వహించి, శాస్త్రవేత్తలు సూచించిన మోతాదులో ఎరువులు వినియోగించాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో సేంద్రియ విధానంలో పండించే పంటలకు విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చడంతో అధిక ఆదాయం వస్తుందని చెప్పారు. చింతపల్లిలో విదేశీ పూల సాగుపై పరిశోధనలు చేస్తున్నట్లు తెలిపారు. వాణిజ్య సరళిలో పండించేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులకు వ్యవసాయ క్షేత్రాలు సందర్శన ఏర్పాటు చేయడంతో పాటు పాఠ్యాంశంగా చేర్చాలన్నారు. చింతపల్లి పరిశోధన కేంద్రం అసోసియేట్ డైరెక్టర్ ఎం.సురేష్‌కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసేందుకు ప్రత్యేకంగా సర్టిఫికేషన్ కోసం శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వాతావరణ సూచనలను ప్రత్యేక బులిటెన్ ద్వారా రైతులకు అందిస్తామని వెల్లడించారు.



ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ విస్తరణ సంచాలకులు ఎ.సుబ్బారామిరెడ్డి మాట్లాడుతూ.. కూలీల కొరతను అధిగమించేందుకు యాంత్రీకరణ, నూతన వ్యవసాయ విధానాలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. సమగ్ర వ్యవసాయ విధానం పాటించడం కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఒక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పరిశోధన కేంద్రాల్లో తయారు చేసిన ప్రచురణలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నైరా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ శ్రీనివాసరావు, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాల వ్యవసాయ అధికారులు కె.రాబర్ట్‌పాల్, కె.శ్రీధర్, జిల్లా ఉద్యాన అధికారి కేఎస్ఎన్ రెడ్డి, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ దీక్షేశ్వరరావు, ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ ప్రసన్నకుమార్, శాస్త్రవేత్తలు , వ్యవసాయ, ఉద్యాన అనుబంధాల శాఖల అధికారులు, రైతులు, ఉత్పత్తి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# ఎమ్మిగనూరు నియోజకవర్గంలోకి లోకేష్ పాదయాత్ర



కర్నూలు: టీడీపీ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. లోకేష్ చేస్తున్న పాదయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. అడుగడుగునా లోకేష్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాదయాత్రలో పాల్గొంటున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో యువగళం పాదయాత్ర కొనసాగుతోంది. ప్రస్తుతం మంత్రాలయం నియోజకవర్గంలో పాదయాత్ర పూర్తి అయింది. ఎమ్మిగనూరు నియోజకవర్గంలోకి పాదయాత్ర ప్రవేశించింది. ఆలూరు, ఆదోని, మంత్రాలయం నియోజవర్గాల్లో పాదయాత్ర చేసిన లోకేష్ ఆయా సామాజిక వర్గాలు, రైతులు, ప్రజలు, యువత చెప్పిన సమస్యలను సామరస్యంగా వింటూ టీడీపీ ప్రభుత్వం రాగానే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈరోజు మంత్రాలయం నియోజకవర్గం మంత్రాలయం విడిది కేంద్రం నుంచి 83వ రోజు యువగళం పాదయాత్రను లోకేష్ ప్రారంభించారు. కాసేపటికే మంత్రాలయం నియోజకవర్గంలో పూర్తై ఎమ్మిగనూరు నియోజకవర్గంలోకి పాదయాత్ర ప్రవేశించింది. దీంతో లోకేష్‌కు టీడీపీ ఇన్‌చార్జ్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అంతకు ముందు పాదయాత్ర చేస్తున్న యువనేతను మంత్రాలయం నియోజకవర్గం కల్లుదేవకుంట గ్రామస్తులు కలిసి సమస్యలను విన్నవించారు. గ్రామంలో ప్రస్తుతం ఉన్న సిమెంటు రోడ్లు టీడీపీ హయాంలో నిర్మించినవేనని యువనేతకు చూపి కృతజ్ఞతలు తెలియజేశారు. తమ గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉందని, ఓవర్ హెడ్ ట్యాంక్ మంజూరు చేయాలని కోరారు. సాగునీటి సమస్య పరిష్కారానికి లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలన్నారు. అలాగే మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోందని, అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు చేయాలని వినతి చేశారు. పీహెచ్‌సీలో డాక్టర్, రెగ్యులర్ స్టాఫ్‌ను నియమించాలని యువనేతను గ్రామస్తులు కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ... ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చాక గ్రామసీమలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారనిమండిపడ్డారు. గ్రామపంచాయితీలకు చెందిన రూ.8660 కోట్లు దొంగిలించారని ఆరోపించారు. తాను పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్నపుడు రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 25 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేసి ఇంటింటికీ తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో డ్రైనేజీ, ఇతర సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తామని లోకేష్ తెలిపారు.

# యూజర్ ఛార్జీల భారం రూ.10 కోట్లు

చిత్తూరు : స్టాంపులు, రిజిస్ట్రేషన్‌శాఖ ద్వారా మరింత ఆదాయాన్ని పిండేందుకు ప్రభుత్వం కొత్త బాదుడు మొదలు పెట్టింది. సామాన్యులపై యూజర్ ఛార్జీలను పెంచుతూ రాత్రికి రాత్రే (జీవోనెం బరు 192) ఉత్తర్వులు జారీ చేసింది. రైతులు, సామాన్యులు ఎక్కువగా పొందే ఎన్‌కంబరెన్సీ సర్టి ఫికెట్(ఈసీ), సర్టిఫైడ్ కాపీ(సీసీ)లపై పెనుభారం మోపింది. నకలు, స్టాంపులు, మార్కెట్ వ్యాల్యూ, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, సొసైటీ, ఫర్మ్ రిజిస్ట్రేషన్లు, ఇలా అన్ని సేవలపై ఛార్జీలను పదేసి రెట్లు పెంచేసింది. దీంతో జిల్లాలోని సామాన్యులపై ఏటా రూ.10కోట్ల మేరకు అదనపు భారం పడింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై అన్ని వర్గాల్లో విమర్శలు మొదలయ్యాయి. రిజిస్ట్రేషన్ ఛార్జీలను గతంలో పెంచిన ప్రభుత్వం ఇప్పుడు యూజర్ ఛార్జీలను పెంచింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రజత్‌భార్గవ్ ఉత్తర్వులు జారీ చేశారు. పెంపు వెంటనే అమల్లోకి వచ్చేసిందని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వు నకళ్లను బుధవారం జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం అన్ని ఎస్ఆర్‌వోలకు పంపింది. సింగిల్‌విండోల ద్వారా రుణాలు పొందే రైతుపై రూ.50 నుంచి అన్ని రకాల ఛార్జీలపై రూ.1500 వరకు భారం పడిందని ఆరోపిస్తున్నారు. సొసైటీల్లో అప్పులు, తనఖా రిజిస్ట్రేషన్లు, ఇతర లావాదేవీలపై యూజర్ ఛార్జీల పెంపువల్ల తీవ్ర ఇబ్బందులు కలిగే అ వకాశం ఉంది. వీలునామాలు, గిఫ్ట్ డీడ్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో పాటు సేల్ డీడ్‌లకు రూ.500 చొప్పున యూజర్ ఛార్జీలు కట్టాలి. మార్కెట్ వ్యాల్యూ సర్టిఫికెట్ గతంలో రూ.10 ఉంటే ఇప్పుడు రూ.50కి పెంచారు. భూములకు ఇచ్చే ఈసీ గతంలో రూ.10, రూ.20 ఉండగా ఇప్పుడు రూ.100కు




పెంచారు. సర్టిఫైడ్ కాపీ ఛార్జీ రూ.20 ఉంటే రూ.100కు పెంచారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ కాపీ బుక్-1, బుక్-3, బుక్-4 కావాలంటే పది పేజీలకు రూ.100 నుంచి రూ.200 ఉంటే దాన్ని అమాంతం రూ.500 పెంచారు. అదనంగా షీట్ కావాలంటే గతంలో రూ.5 ఉండగా ఆ ఛార్జీని రూ.10 చేశారు. రూ.5వేల స్టాంపు పేపర్లకు రూ.10 చెల్లిస్తే దాన్ని ఇప్పుడు రూ.50కి, రూ.5వేలకు పైబడిన స్టాంపు పేపర్లపై రూ.20 ఉండే ఛార్జీని ఇప్పుడు ఐదు రెట్లు అనగా రూ.100కు పెంచారు. ఫర్మ్ రిజిస్ట్రేషన్‌కు, సొసైటీ బైలాకు రూ.50 ఉంటే ఆ ఛార్జీని రూ.100కు పెంచారు. రూ.10వేల నుంచి రూ.లక్ష వరకు ఉండే స్టాంపు పేపర్ ఛార్జీ రూ.500, రూ.లక్షకు పైబడి ఉంటే ఛార్జీని రూ.20 నుంచి రూ.100కు పెంచారు. సర్టిఫికెట్ కాపీ ఆఫ్ బైలా రూ.50 ఉంటే దాన్ని రూ.100 పెంచారు. ఛార్జీలను అనాలోచితంగా పెంచిందని రైతులు, సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ జీవోను వెనక్కు తీసుకోవాలని డిమాండు చేస్తున్నారు.

# సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో ఏసీబీ తనిఖీలు

తిరుపతి : తిరుపతి రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు.ఈ కార్యాలయంలో అవినీతి జరుగుతోందని, అక్రమంగా ముక్కుపిండి వసూలు చేస్తున్నారని పెద్దఎత్తున ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 14400కి ఫిర్యాదులు అందిన క్రమంలో ఏఎస్పీ దేవప్రసాద్ నేతృత్వంలో డీఎస్పీ జనార్దన నాయుడు, ఐదుగురు సీఐలు, ఇద్దరు ఎస్ఐలు, 10 మంది సిబ్బంది మధ్యాహ్నం 3.15 గంటలకు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయం లోంచి ఎవరినీ బయటకు పోనీయ్యకుండా చర్య లు తీసుకున్నారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.



కార్యాలయ తలుపులు మూసేసి తనిఖీలు ప్రారంభించారు. కార్యాలయం లోపలున్న ఇద్దరు వ్యక్తులను ప్రశ్నించి దళారులుగా నిర్ధారించుకున్నారు. వారు ఏ లావాదేవీల నిమిత్తం వచ్చారో తెలుసుకుని ఆ రిజిస్ట్రేషన్లను, లావాదేవీలను పరిశీలించారు. అలాగే జరిగిన మొత్తం రిజిస్ట్రేషన్లు ఎన్ని, వాటికిగాను ఎంతమేరకు నగదు లావాదేవీలు జరిగాయో పరిశీలించారు. అకౌంట్స్ సెక్షన్‌లో అకౌంట్లను, నగదును పరిశీలించి లెక్కతేల్చిన ఏసీబీ అధికారులు జరిగిన లావాదేవీలకంటే 1.53లక్షల రూపాయలు అదనంగా ఉన్నట్టు గుర్తించి సీజ్ చేశారు. పలు రికార్డులతో పాటు ఆన్‌లైన్‌లో కూడా ఏసీబీ అధికారులు పరిశీలించారు. అనుమానం వచ్చిన రిజిస్ట్రేషన్లకు సంబంధించిన దస్త్రాలో చెప్పలేక పోయినట్టు తెలుస్తోంది.పలు రిజిస్ట్రేషన్లను పెండింగ్‌లో ఉంచినట్టు గుర్తించి వాటికి సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. మధ్యాహ్నం ప్రారంభమైన ఏసీబీ తనిఖీలు అర్ధరాత్రి దాటిన తరువాత కూడా కొనసాగాయి.

## ఉపాధ్యాయుల సస్పెన్షన్ సరికాదు: ఫ్యాప్టో

చిత్తూరు : విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ తనిఖీల పేరిట రాష్ట్రమంతా తిరుగుతూ ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం సరికాదని ఫ్యాప్టో నేత హృదయరాజు పేర్కొన్నారు. దీనిపై జిల్లా ఫ్యాప్టో నాయకులు పీసీఆర్ ఉన్నత పాఠశాల స్పాట్ కేంద్రం ముందు చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల్ని భయభ్రాంతుల్ని చేసేలా ప్రవీణ్ ప్రకాష్ వ్యవహరించడాన్ని ఫ్యాప్టో ఖండిస్తోందన్నారు. ప్రభుత్వ లోపాలను ఉపాధ్యాయులపై నెట్టడం సరికాదన్నారు. ఆయన తీరు మార్చుకోకుంటే ఆందోళన ఉధృత్తం చేస్తామని హెచ్చరించారు. నిరసనలో ఫ్యాప్టో నాయకులు మునాఫ్, రమణ, మునీర్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పారిశుధ్య విధుల్లో పాల్గొనండి



తిరుమల : సులభ్ సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు సమ్మెకు వెళ్లడం బాధాకరమని, టీటీడీలో పనిచేస్తున్న అన్ని విభాగాల అధికారులు, రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులంతా దీన్ని సమర్థంగా ఎదుర్కోవాలని ఈవో ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. పారిశుధ్య కార్మికులు సమ్మె కొనసాగిస్తున్న నేపథ్యంలో తిరుమలలోని శ్రీవారిసేవా సదన్‌లో జిల్లా అధికార యంత్రాంగం, టీటీడీ విభాగాల అధిపతులు, ఉద్యోగ సంఘాల నాయకులతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. సమస్య వస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలే తప్ప ఇలా వ్యవస్థను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు.సులభ్ కార్మికులతో టీటీడీకి నేరుగా ఎలాంటి సంబంధం లేదన్నారు. సంబంధిత ఏజెన్సీ యే వారి సమస్యలను పరిష్కరిం చాలన్నారు. ఉన్నట్టుండి భక్తులకు ఇబ్బంది కలిగేలా వ్యవహరించిన క్రమంలో సంబంధిత ఏజెన్సీపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై చట్టపరమైన సలహాలు తీసుకుంటామన్నారు. టీటీడీ 8 వేల మంది రెగ్యులర్, 4 వేల మంది కార్పొరేషన్ ఉద్యోగులు ఉన్నారని, ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ఎదుర్కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విభాగాధిపతుల ఆధ్వర్యంలో టీటీడీ ఉద్యోగులందరూ సెక్టార్లవారీగా పారిశుధ్య విధులు నిర్వహించాలని కోరారు. ఆసక్తిగల శ్రీవారి సేవకులను కూడా ఆహ్వానించాలని పీఆర్వోను ఆదేశించారు.ఇలా 25 రోజుల పాటు పారిశుధ్య విధులు నిర్వహించాలని, సంబంధిత ఏజెన్సీ యే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఉన్నట్టుండి భక్తులకు ఇబ్బంది కలిగేలా వ్యవహరించిన క్రమంలో సంబంధిత ఏజెన్సీపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే ఆ తర్వాత కొత్త ఏజెన్సీకి పారిశుధ్య విధులు అప్పగిస్తామన్నారు. కలెక్టర్ వెంకట్రరమణారెడ్డి మాట్లాడుతూ టీటీడీలో సమ్మెలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తీసుకోవాలనే అంశంపై చట్టపరమైన సలహాలు తీసుకుంటామన్నారు. టీటీడీ 8 వేల మంది రెగ్యులర్, 4 వేల మంది కార్పొరేషన్ ఉద్యోగులు ఉన్నారని, ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ఎదుర్కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విభాగాధిపతుల ఆధ్వర్యంలో టీటీడీ ఈ మూడు రోజుల పాటు తిరు పతి జిల్లాలోని పంచాయతీల నుంచి సిబ్బందిని పారిశుధ్య విధులకు రప్పిస్తున్నట్టు తెలిపారు.ఎస్పీ పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సమ్మె వెనుక కొన్ని శక్తుల కుట్ర ఉందని, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.మున్సిపల్ కమిషనర్ హరిత మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులసమ్మె నేపథ్యంలో భక్తులకు లేకుండా సహయ సహకారాలు అందిస్తామన్నారు.వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూభక్తులకు ఇబ్బంది లేకుండా పారిశుధ్య విధుల్లో పాల్గొంటామన్నారు.జేఈవో సదాభార్గవి, లాఆఫీసర్ రెడ్డెప్పరెడ్డి, చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావుతో పాటు అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**